VISALAANDHRA Phone No 75301 ఉదయం ★★★ Regd. No H/VJ43

విశాలాంధ్ర

సంపుటి 27 సంచిక 66 | విజయవాడ 8—7—1977 శుక్రవారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	తపాలాద్వారా	రోడ్డుద్వారా
నెల చందా	9–20	9–80
మూడు నెలలు	27–60	29–40
ఆరు నెలలు	55–20	58–80
సంవత్సరం	110–40	117–60

ఈ రేటు అభ్యర్థనగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును

సివంగికి ఐదు పిల్లలు

బొంబాయి జూలై 7

బొంబాయి ఇక్కడి జూలో వి సివంగి నాలుకకు ఐదు పిల్లలు పుట్టాయి. వీటిలో రెండు మగ, మూడు ఆడపిల్లలు. అంతా బాగానే రాకపోతే ఇది వర్గపు కాన్పు అయిగుర్ని ఒకసారి కనడం ఇదే ప్రథమం. రాధటి ఏ రోజు తరచుగా టిపిన్‌లాగా 10 కిలోల ఎద్దు మాంసం 2 కిలోల కార్డాం. 2 మూ తపిండాలు 2 గుడ్లు. వీటితో పాలు ఇస్తారు. ఇంకా కాల్షియం. మల్టీ విటమిన్ టానిక్ పోసి ఇస్తారు

రాష్ట్రపతి అభ్యర్థిగా శ్రీ సంజీవరెడ్డి: జనతా, కాంగ్రెస్‌ల ఏకీభావం

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నిర్ణయం; జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మధులిమాయే ప్రకటన

న్యూఢిల్లీ జూలై 7

రాష్ట్రపతి పదవికి లోక్‌సభ స్పీకర్ శ్రీ నీలం సంజీవ రెడ్డి అభ్యర్థిత్వంపై జనతాపార్టీ, కాంగ్రెస్‌పార్టీ అంగీకారానికొచ్చాయి.

శ్రీ పక్రుద్దీన్ అలీఅహ్మద్ మృతివల్లనాడు ఏర్పడ్డ ఖాళీని భర్తీ చేసేందుకు నూతన రాష్ట్రపతి ఎన్నిక ఆగస్టు 8 వ తేదీన జరగవలసివుంది. ఆగస్టు 11 న నూతన రాష్ట్రపతి పదవీ స్వీకారం చేస్తారు.

రాష్ట్రపతి పదవికి ఒకే అభ్యర్థి ప్రతిపాదనకై జనతా, కాంగ్రెస్‌పార్టీల మధ్య గత పదిరోజులుగా జరిగిన చర్చల పర్యవసానంగా శ్రీ సంజీవరెడ్డి అభ్యర్థిత్వంపై ఏకాభిప్రాయం కుదిరింది.

ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ ఇతరకొన్ని ప్రతిపక్షపార్టీల అభిప్రాయాలను కూడా స్వీకరించారు.

ఈ ఉన్నత పదవిని స్వీకరించడానికి దివ్యజ్ఞానం, భరతనాట్య ప్రవీణురాలైన శ్రీమతి రుక్మిణీదేవి అరుండేల్ అంగీకరించక పోవడంతో ఇరువురు ఎంపికకు సంజీవరెడ్డి, సుప్రసిద్ధ పార్లమెంటేరియన్ శ్రీ కె. ఎస్. హెగ్డేల మధ్య పోటీ అనివార్యమైనట్లయింది.

రాష్ట్రపతి ఎన్నికకు శ్రీ సంజీవరెడ్డి తమ పార్టీ అభ్యర్థి అని జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మధులిమాయే నేడు ప్రకటించారు.

పార్లమెంటు భవనంలో శ్రీ లిమాయే ఈ విషయాన్ని పత్రికలవారికి తెలియజేస్తూ శ్రీ సంజీవరెడ్డి అభ్యర్థిత్వంపై ఏకాభిప్రాయం కుదిరిందని చెప్పారు.

ఈ సందర్భంగా ప్రధాని ప్రతిపక్ష నాయకులతో పలు దఫాలు చర్చలు జరిపారని శ్రీ లిమాయే అన్నారు.

సీనియరులు వై. బి. చవాన్ (కాంగ్రెస్), సమరేంద్ర ముఖర్జీ (సి పి ఎం), ఎస్. ఎ. డి. ఎం. ఎస్, ఎం. ఎస్. గోవిందన్ నాయర్ (కమ్యూనిస్టు పార్టీ), చిత్తాబసు (ఫ. బి. బ్లాక్), చౌదరి దేవీలాల్ (లోక్ దళ్), ఇ. అహ్మద్ (ముస్లిం లీగ్) లతో ప్రధాని చర్చలు జరిపారని శ్రీ లిమాయే అన్నారు.

ఈ ప్రకటనకు ముందే కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీబోర్డు సమావేశమై శ్రీ రెడ్డి అభ్యర్థిత్వానికి అనుకూలత వ్యక్తం చేసింది.

రాష్ట్రపతి పదవికి అభ్యర్థిగూర్చి ఏకాభిప్రాయ సాధనకు ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్‌తో అంతకుముందు చర్చలు జరిపిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ వై. బి. చవాన్ శ్రీ సంజీవరెడ్డి అభ్యర్థిత్వానికి జనతా పార్టీ మద్దతుగా వున్న విషయాన్ని సమావేశానికి తెలిపారు.

"సమస్యను పరిశీలించిన అనంతరం, శ్రీ రెడ్డి అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ పార్టీ అంగీకరించింది, ఈ నిర్ణయాన్ని ప్రధాన మంత్రికి తెలియజేయవలసిందిగా శ్రీ చవాన్‌కు అధికారంఇవ్వబడింది"ని కాంగ్రెస్ ప్రతినిధి చెప్పారు.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బ్రహ్మానంద రెడ్డి అధ్యక్షతన జరిగిన పార్లమెంటరీబోర్డు సమావేశానికి శ్రీ కమలాపతి త్రిపాఠి ప్రధాన కార్యదర్శులు శ్రీ వి. వి. రాజా, శ్రీ కె. సి. పంత్ హాజరైనారు.

ఉప్పు విజ్ఞప్తి

బెంగుళూరు, జూలై 7

రాష్ట్రపతి పదవికి అభ్యర్థిని నిర్ణయించే సమయంలో జనతాపార్టీ అధ్యక్షుడు మొరార్జీ దేశాయ్ కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ డి. దేవరాజ్ అర్స్ కాంగ్రెసు అధ్యక్షుడు పదవికి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తున్నది.

కాంగ్రెసుపార్టీ [illegible] రంగంలో ప్రయోగిస్తే, [illegible] అభ్యర్థికి పోటీగా [illegible] ప్రతిపక్షపార్టీ అభ్యర్థులు [illegible] అనుకున్నట్లుగా [illegible] అభిప్రాయపడినట్లున్నట్లు [illegible] పేర్కొన్నారు.

ఆయన పై పేర్కొన్న ఎ. బి. వి. అధ్యక్షుడు శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీ వై. బి. చవాన్‌లకు విన్న పెట్టిగ్రాం పంపినట్లు తెలుస్తున్నది.

ఈ సమస్యపై నిర్ణయం తీసుకోవడానికి ముందుగా కాంగ్రెసు ముఖ్యమంత్రులతో సంప్రదింపులు జరపాలని అయన అధిష్ఠాన వర్గానికి సూచించారు.

శ్రీ సంజీవరెడ్డి జీవిత సంగ్రహం

శాసన ఏ పదవులోనూ రెండు సంవత్సరాలకు మించి లేనని, ప్రతిసారి మరింత ఉన్నత పదవిని స్వీకరించడానికి నిర్వహిస్తూ వుండిన పదవిని వదలిపెట్టానని శ్రీ సంజీవ రెడ్డి కొంచెం సంవత్సరాల క్రితం అన్నారు.

అయితే 1969 ఘటనను అయన అభిప్రాయం తప్పు అని చెప్పాయి. లోక్‌సభ స్పీకర్‌గా వుంటూ, కాంగ్రెసు అభ్యర్థిగా రాష్ట్రపతి పదవికిపోటీచేసి శ్రీ వి. వి. గిరి చేతిలో ఓడిపోయారు. తదుపరి కాంగ్రెసు చీలిక తదితర పరిణామాలతో అయన రాజకీయాలువిడిచి తిరిగి వ్యవసాయం లోనికివెళ్లిపోయారు.

తిరిగి నేడు ఏకాభిప్రాయ అభ్యర్థిగా ఎంచుకోవటంతో శ్రీ రెడ్డి దేశ అత్యున్నత పదవిని అలంకరించబోతున్నారు.

శ్రీ రెడ్డి అనంతపూర్ జిల్లా ఇల్లూడు గ్రామంలో 1913 మే 19 న రైతు కుటుంబంలో జన్మించారు.

మద్రాసులో లా చదువులో యానా పట్టాలో విద్యాభ్యాసం చేస్తూ, 1931 లో స్వాతంత్ర్య ఉద్యమములో చేరి విద్యాభ్యాసానికి స్వస్తి చెప్పారు. అప్పుడు అయన వయస్సు 18 సంవత్సరాలు.

కడపలో వుండగానే విద్యార్థి సత్యాగ్రహంలో పాల్గొని అయన వెంకటగిరికి వచ్చారు. మంచి నక్షత్రగా రాణించారు.

1936 లో 25 వ ఏట ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కమిటీ కార్యదర్శి అయినారు అ హోదాలో పనిచేస్తూ వున్నారు.

1940 45 మధ్య కాలంలో ఎక్కువ భాగం జైలులో గడిపారు.

1946 లో మద్రాసు శాసనసభకు ఎన్నికై ఆ తరువాత సంవత్సరం శాసనసభ పార్టీ కార్యదర్శి అయినారు

1947 లో స్వాతంత్ర్యం వచ్చాక పక్షం అయినారు.

1949 లో కుమారస్వామి రాజా మంత్రి వర్గంలో శ్రీ రెడ్డి ప్రప్రథమంగా మంత్రి అయి మద్యపాన నిషేధ శాఖను నిర్వహించారు.

1951 లో రాష్ట్ర కాంగ్రెసులో రెండు వర్గాలమధ్య తీవ్ర పోటీవాతావరణంలో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులయినారు. దానితో మంత్రి పదవికి రాజీనామా ఇచ్చారు. శ్రీ రంగాను ఓడించి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులైనారు.

1952లో రాజ్యసభకు ఎన్నికైనారు.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడటంతో కాకాని వెంకటరత్నం వర్గం నుండి శాసన సభకు ఎన్నికై 1953లో పార్టీనాయకునిగా ఎన్నికైనారు. అయితే తాను ఉప ముఖ్యమంత్రిగా వుండటానికి అంగీకరించి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు ముఖ్యమంత్రిగా వుండేట్లు నచ్చజెప్పి ఈ ఏర్పాటుకు అధిష్ఠాన వర్గం ఆమోదం పొందారు.

1955 లో పార్టీ తిరిగి నాయకుని ఎన్నిక సమస్యను ఎదుర్కొన్నప్పటి పోటీ రంగంలో శ్రీ గోపాలరెడ్డి, శ్రీ సంజీవరెడ్డి వున్నారు. అధిష్ఠానవర్గం కోరిక మేరకు శ్రీ సంజీవ రెడ్డి నాయకుని పోటీనుండి విరమించుకున్నారు.

1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన అనంతరం శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు ముఖ్యమంత్రిగా, శ్రీ సంజీవరెడ్డి ఉప ముఖ్యమంత్రిగా పదవిని స్వీకరించారు.

1959 లో ఇన్సులిన్ తయారీకరణకు సంబంధించి హైకోర్టు తీర్పును పురస్కరించుకొని శ్రీ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. అనంతరం 1959 లోనే కాంగ్రెసు అభ్యర్థిగా ఎన్నికయ్యారు. 1960 లో కేంద్ర కాబినెట్‌లో చేరారు. తిరిగి 1962 లో పాణాణ ఎన్నికల అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా ఎన్నికయ్యారు తిరిగి 1964 లో శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి కాబినెట్‌లో కేంద్రంలో ఉక్కుగనులశాఖకు అ తర్వాత రక్షణా, పౌర విమానయాన శాఖకు నిర్వహించారు. అయితే 1967 ఎన్నికల అనంతరం శ్రీరెడ్డి శ్రీమతి గాంధీ కాబినెట్‌లోకి తీసుకోలేదు. 1967 లో నాలవ లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. 1969 జూలై 19 వ తేదీన రాష్ట్రపతి పదవికి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేసేందుకు లోక్‌సభ స్పీకర్ పదవికి రాజీనామా చేశారు.

శ్రీ సంజీవరెడ్డి హర్షం

న్యూఢిల్లీ, జూలై 7

జరుగబోవున్న రాష్ట్రపతి ఎన్నికల్లో రాజకీయపార్టీలు తనను అభ్యర్థిగా ఎంపిక చేయడంపై శ్రీ సంజీవరెడ్డి నేడు హర్షం ప్రకటిస్తూ తనపై వారుంచిన విశ్వాసానికి న్యాయం కలగజేస్తానన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

తనను కలుసుకున్న భారత, విదేశీ, టి. వి. కెమెరా ప్రతినిధులతో మాట్లాడుతూ పై విధంగా అన్నారు.

రాష్ట్రపతి పదవికి అయనను ఎంపిక చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని అనేకమంది అయనను కలుసుకుని అభినందనలు తెలియజేశారు.

మంత్రిమండలి హర్షం

హైదరాబాద్ జూలై 7

రాష్ట్రపతిపదవికి జనతాపార్టీ శ్రీ సంజీవ రెడ్డిని ఎన్నిక చేసినందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు నేడు హర్షం వెలిబుచ్చారు.

"రాష్ట్రపతి పదవికి శ్రీ సంజీవరెడ్డిని జనతాపార్టీ ఎన్నికచేసి నందుకు నాకు చాలా సంతోషంగా వుంది. ఆంధ్రప్రదేశ్ నుండి అయినకు మేము పూర్తి తోడ్పాటునిస్తాము" అని అయన అన్నారు.

"ఇది మాకు, మా అందరికీ, మొత్తంగా ఆంధ్రప్రదేశ్‌కు గౌరవప్రదమయినదిగా" అని శ్రీ కొంతా లక్ష్మణ్ (జనతా) ఒక టెలిగ్రాం యిచ్చారు.

పంజాబ్‌లో సంజయ్ పర్యటనపై చర్చలు

చండీగఢ్ జూలై 7

పిలిబీత్ జిల్లాలో పెద్దఎత్తున పర్యటించేందుకు శ్రీ సంజయ్‌గాంధీ వచ్చినప్పుడు పంజాబ్ పోలీసు సంరక్షణ ఖర్చు రు. 1 30,972 లు. పోలీసు శాఖకు మరో రు. 1,34 709 లు వ్యయమైంది.

ఈ విషయాన్ని పంజాబ్ ఆర్థికమంత్రి శ్రీ బల్వంతసింగ్ నిన్న శాసనసభకు తెలిపారు.

భటిండాలో శ్రీ సంజయ్‌గాంధీ పర్యటించిన మరో సందర్భంలో పోలీసుశాఖకు రు. 1 69 లక్షలు వ్యయమైంది. అమృతసర్ జిల్లా అజనాలాలో యూత్‌కాంగ్రెస్ కార్యకర్తలు నిర్మించిన కాలువ ప్రారంభించేందుకు శ్రీ సంజయ్‌గాంధీ జరిపిన మూడు పర్యటనలలో పోలీసు శాఖకు అదనంగా రు. 1 73 లక్షలు ఖర్చు అయింది. ఇవి శాఖలు జరిపిన ఖర్చుల వివరాలు యిలా సేకరించవలసి వున్నదని శ్రీ పి. సి. తెలిపారు.

పంజాబ్ గవర్నర్ రాజీనామా సంకల్పం

చండీగఢ్, జూలై

పంజాబ్ గవర్నర్ పదవికి రాజీనామా చేస్తానని శ్రీ ఎం. ఎం. చౌదరి ప్రధాని మొరార్జీకి తెలిపారు.

శాసనసభలో నిన్న జనతా పక్షనాయకుడు శ్రీ ఎ. విశ్వనాథన్ వ్యాఖ్యలకు కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఉమ్రావ్‌సింగ్ అభ్యంతరం తెలిపిన సందర్భంలో స్పీకర్ ఈ విషయం వెల్లడించారు.

విశ్వనాథన్ వ్యాఖ్యలకు రికార్డుకు స్పీకర్ కొంగిందారు.

మోటారు కార్మికుల వాషింగ్ అలవెన్సు రెట్టింపు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్

మోటారు వాహనాల కార్మికులు పెట్రోలు వాసింగ్ అలవెన్సు రెట్టింపు చేయాలని డి. 4 లకు పెంచుతూ ప్రభుత్వం జారీ చేసింది.

ఈ ఉత్తర్వు మే 19 వ తేదీ అమలులోకి వస్తుంది. ఆంధ్ర మోటారు ట్రాన్సుపోర్టు వర్కర్స్ 24 (2) మే పై మేరకు రాష్ట్ర ప్రభుత్వం వివరించింది.

మోటారు ట్రాన్సుపోర్టు వర్కర్ల పట్ల ప్రభుత్వం వియమించిన స్థాయీ సంఘాల సిఫారసుల మేరకు ఈ వివరాలు కలిపింది. ఈ స్థాయీ సంఘంలో ఆంధ్రప్రదేశ్ మోటారు ట్రాన్సుపోర్టు ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. కవిన్, తూర్పు గోదావరి మోటారు ట్రాన్సుపోర్టు సహకార సంఘాల యూనియన్ అధ్యక్షులు శ్రీ కె. పుల్లయ్యలు సభ్యులుగా వున్నారు.

కార్మికులకు చేకూరిన చట్టబద్ధ ప్రయోజనాలు పెంచడం సౌకర్యాన్ని అమలు కోవడానికి ట్రాన్సుపోర్టు కార్మికులు కృషి చేయాలని శ్రీ కవిన్ పిలుపునిచ్చారు. ఒక ప్రకటన పార్టీ చేశారు

905

వ్యవసాయోత్పత్తుల నిల్వకుగోడౌన్ సౌకర్యాలు

శాసనసభలో కమ్యూనిస్టు సభ్యుల డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, జూలై 7

రైతులు గిట్టుబాటుధర అందించాలంటే వారు వ్యవసాయోత్పత్తులగోడౌన్‌లలో పెట్టుకోవడానికి వీలుగా మార్కెటింగ్‌శాఖ గోడౌన్‌లు నిర్మించాలని నేటి శాసనసభలో వ్యవసాయ మార్కెటింగ్ తదితర పద్దులపై చర్చలో పాల్గొంటూ కమ్యూనిస్టుసభ్యులు శ్రీయుతులు వాగిరెడ్డి బి రామకర్మ డిమాండ్ చేశారు.

గోడౌన్‌లలో పెట్టిన సరుకు విలువకు సగం మొత్తం నొదును బ్యాంకుల నుండి అప్పుగా ఇప్పించి రైతుకుసహాయం చేయాలని కూడా వారు డిమాండ్ చేశారు

శ్రీ రామకర్మ తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు. "పంటల్లు, మిరపలు భూములు నందిన పేరలకు జాయింట్ ఫార్మింగ్ సొసైటీలు ఏర్పరచి, వ్యవసాయ పద్ధతులు వాటికి సలహాదారులుగా నియమించి అన్ని విధాల సహాయం చేయాలి.

రాష్ట్రంలో 9 వందలమంది పట్టభద్రులు నిరుద్యోగులుగా అలమటిస్తున్నారు. వ్యవసాయంలో అధునాతన పద్ధతులు ప్రవేశపెట్టేందుకు వీలుగా వారిని సక్రమంగా వినియోగించుకోవాలి

విత్తనాలు, ఎరువులు సకాలంలో రైతులకు అందజేయాలి. సహకారరంగంలో నామినేట్ చేసినయంత్రాంగాలవల్లనిధులదుర్వినియోగం జరుగుతుంది. ఎన్నికలు జరిపి వాటికి సక్రమమయిన పాలనా యంత్రాంగం నమకూర్చాలి

మహబూబ్‌నగర్ జిల్లాలో అకరగనులను అప్పట్లో బ్యాంకుల నుండి అప్పులిచ్చి బస్సులు దోగన్ సంస్థల విషయంలో కఠినంగా వుండాలి.

రాష్ట్రంలో కనీసం పిల్లకొక నిష్ణాత వైద్యశాల నిర్మించాలి. పశువులకు తగు వైద్య సదుపాయాలు లేవు రాష్ట్రంలో అన్ని ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేయాలి.

ఆటవీశాఖ కంట్రాక్టర్లు, అనీపట్లు కుమ్మక్కయి చేస్తున్న దోపిడీని అరికట్టాలి. 1964 నుండి చెట్లు లేని ఆటవీ భూములలో సాగు చేస్తున్న పేదలకు పట్టాలివ్వాలి. సాగుదారులపై కేసులు పెట్టి దాడిచేయడం మానాలి.

ఆదివాసులలో కాఫీ, పసర, రబ్బరు తోటలు పెంచాలి.

నల్గొండలో కరువు ప్రాంత సహాయక ప్రాజెక్టు క్రింద బావుల ద్వారా పిటివసతి కల్పించాలి. నాగార్జునసాగర్ ప్రాంతంలో చేపలు పట్టే పేదలకు ఆర్థిక తదితర సహాయం చేయాలి.

శ్రీ వాగిరెడ్డి

రైతులకు గిట్టుబాటు ధర అందించాలంటే, మధ్యదళారీలనుండి రక్షించాలంటే ఆహార ధాన్యాల దోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం పరచుకోవడంఒక్కటే మార్గమని శ్రీ వాగిరెడ్డి స్పష్టీకరించారు. అవసరమైతే కేంద్రంపై వత్తిడి తెచ్చైనా ఆ పనిని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలన్నారు.

సహకార రంగం ద్వారాగాని జాతీయ బ్యాంకులనుండిగాని పేద, మధ్యతరగతి రైతాంగానికి మరింతగా పరపతి సౌకర్యం కల్పించాలన్నారు.

అయన ఇంకా ఇలా అన్నారు:

"ఎత్తనాల క్షేత్రాలలో భవిష్యత్ అవసరాలుంటాయన్న పేరిట పేదలను తొలగించారు. కాపీ అక్కడ విలువైన జమ్ము పెరిగిపోయింది. అదంతా వ్యర్థంగా పడి ఉంది. ఆ జమ్ము, తొలగించాలంటే చాలా అర్చవుతుంది. శాస్త్రీయంగా నైనా సాగు చేసుకోవడానికి పేదలను అనుమతించాలి"

"చెట్టూ చేమలేవి: అటవీ బంధుల్లు వెంటనే విడగొట్టి, పేదలకు పంచాలి అటవీ శాఖ. రెవిన్యూ శాఖలు సమన్వయంగా తనిఖీ చేసి ఆ విషయాన్ని తేల్చాలి సాగుకు లాయకీ అయిన భూములను సాగులోకి తీసుకురావాలి. పల్నాడు శాఖలు బాలా పాలశీతలీకరణ కేంద్రం ఈ ఏడైనా ప్రారంభించాలి మత్స్య పరిశ్రమ అభివృద్ధికి తగు చర్యలు చేపట్టాలి చేపల ఎగుమతి ద్వారా విదేశీ మారకం అభివృద్ధి స్తుంది.

పాలకులకు లాభాలకు ఉచితంగాఇవ్వాలి. వారి డిమాండ్ మేరకు షెడ్యూలు తరగతులుగా వారిని గుర్తించి సౌకర్యాలు కలిగించాలి.

అంతకు ముందు శ్రీ దామోదరరావు (జనతా) ప్రసంగించారు, పండరీమా నాయుడు కూడా పాల్గొన్నారు.

వాణిజ్యపంటల పన్ను వాపసుకు ప్రభుత్వ నిరాకరణకు నిరసన

శాసనసభలో కమ్యూనిస్టు సభ్యుల వాకౌట్

హైదరాబాదు, జూలై 7

గరవంతర్గరం వాణిజ్యపంటలపై వేసిన ప్రత్యేక వాణిజ్యపన్ను వాపసు చెయ్యవలసిందిగా ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వం నిరాకరించడంతో నిన్న పాయింట్ ఆఫ్ ఆర్డర్ పై సభ, కమ్యూనిస్టుసభ్యులు వాకౌట్ చేశారు.

అయినప్పటికీ శాసనసభకు చర్చలు కొనసాగించిన ఆంధ్రప్రదేశ్ [illegible] పన్ను రద్దు బిల్లును ఆమోదించింది. లోగడ వాణిజ్య పంటల ప్రత్యేక పన్ను వసూలుకు ఆదేశాలు కల్పించే ఆర్డినెన్సు యిప్పటి రద్దు అవుతుంది.

శాసనమండలిలో ఆమోదింపబడిన ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ రికవరీ (1977 సవరణ బిల్లు) ఆంధ్ర ప్రదేశ్ రద్దుతాయి, హిందూ మత సంస్థల, ఎండోమెంట్స్ (1977 సవరణ) బిల్లును శాసనసభ చర్చించి ఆమోదించింది.

రెవెన్యూమంత్రి శ్రీ పి. నరసారెడ్డి ప్రత్యేక వాణిజ్యపన్ను రద్దుబిల్లును ప్రవేశపెడుతూ, యీ పన్ను నిరించి తప్పకూడదని అయితే పన్ను వసూలుచేసే పద్ధతి తప్పనీ అందువేత ప్రభుత్వం రద్దు చెయ్యాలని, కాంక్షిస్తోందనీ అన్నారు.

ఈదర్యవల్ల ప్రభుత్వానికి ఎంత వసూలు నంకలుగుతుందో తెలియదనీ, గతసంవత్సరం ఈపన్ను వసూలువల్ల ప్రభుత్వానికి రు. 2 79 కోట్లు వసూలైందనీ చెప్పారు. ఈ పన్ను వసూలులో అస్థిరపరిచి వున్నందువల్ల బడ్జెట్ అంకెలు తలక్రిందులౌతాయనీ, ప్రభుత్వం దానిని ప్రోవిషనుపెట్టలేదనీ తెలిపారు. అందుచేతనే ఆర్డినెన్సు రద్దు చెయ్యాలని కోరినందనని అన్నారు.

శాసనసభలోని అన్ని వర్గాలు ఆర్డినెన్సు రద్దుపట్ల హర్షం వ్యక్తం చేశాయి. జనతాపార్టీ, కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఎం. నాగిరెడ్డి ఆర్డినెన్సుపై గత కాలం నుండి రద్దు చెయ్యవలసిందిగా కోరారు. ప్రభుత్వం అందుకు అమోదించ లేదు,

శ్రీనాగిరెడ్డితోబాటు శ్రీ యుతులు వంకా సత్యనారాయణ (కా), సి. వి. కె. రావు, ఎ. వెంకటరెడ్డి, నారాయణరెడ్డి, పి. హెచ్. వరకురావు నాయుడు, ఇ. అయ్యపరెడ్డి (ప్రతిపక్ష నాయకుడు) లోగడ వసూలుచేసిన పన్ను వాపసు యివ్వవలసిందిగా కోరిన వారిలో వున్నారు.

ప్రారంభంలో శ్రీఅయ్యపురెడ్డి ఆర్డినెన్సు స్థానే రెవెన్యూ రికవరీ (సవరణ) బిల్లు ఆమోదాన్ని తీవ్రంగా ప్రతిఘటించారు. ఈ చట్టానికీ, అసలు చట్టానికి పొంతన లేదనీ, మూడవ పార్టీమండి ఒకసారికూడా అసలు చట్టం రెవెన్యూ వసూలు చెయ్యలేదనీ అయన ప్రధానంగా తెలిపారు. అందుచేత చట్టానికి సవరణ కలిగితే, కొత్త బిల్లు ప్రవేశపెట్టి పరిష్కారం అయిన కోరారు.

శ్రీ ఎ. శ్రీరాములు (జనతా) సవరణ బిల్లు ప్రాధాన్యతను తెలియజేస్తూ, సభ్యులు, అధిక సంఖ్యాక ప్రజల ప్రయోజనాలన్నిట్లో మంచిని అడ్డుపుంచి, చెడును తొలగించేందుకు అడ్వొకేట్ జనరల్‌ను పిలిపించవలసిందిగా స్పీకరును కోరారు.

బోధన్ వద్ద త్రవ్వకాల్లో బయటపడ్డ విజయనగర సామ్రాజ్య బంగారు నాణేలు

హైదరాబాద్ జూలై 7

విజయనగరసామ్రాజ్యానికి సంబంధించిన 92 బంగారు నాణేలు యిటీవల నిజామాబాద్ జిల్లా బోధన్ వద్ద నంబరకొలువ త్రవ్వుతుండగా బయటపడ్డాయని పురావస్తు శాఖ రాష్ట్ర మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి నేడు శాసన సభలో తెలియచేశారు.

ఈ నాణేలు బోధన్ ప్రాంత తహశీలుదారు నిర్ధారించి పరిశీలించి ఆధారాలను నిర్ధారించేస్తాయని కాంగ్రెసు సభ్యులు శ్రీ యం. నారాయణరెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానంపై ప్రసంగిస్తూ శ్రీ భట్టం అన్నారు.

ఈ నాణేలు ఒక ప్రైవేట్ వ్యక్తి భూమిలో దొరికాయని శ్రీ నారాయణరెడ్డి అన్నారు. "కొన్ని నాణేలపై రెండు వైపుల కొన్ని పదాలు, బొమ్మలువున్నాయి వాటి అవసరం కూడా నాణేలపై ముద్రించారు. సూపర్ దృష్టి మండి చూస్తే వీటి విలువ రు 10 లక్షలుంటుంది తవ్వకాల్లో దొరికిన నాణేలు, యితర విగ్రహాలు జాతీయ సంపత్తి" అని శ్రీ నారాయణరెడ్డి తెలిపారు

ప్రభుత్వానికి అప్పగించిన యీ నాణేలను సంపాదించేందుకు ప్రభుత్వం తీసుకునే తర్యతను తెలియచేయాలని అయన కోరారు

అలాగే కొన్ని నాణేలను అప్పగించిన వారికి ప్రభుత్వ మిచ్చిన బహుమతుల వివరాలను తెలపాలని కూడా అయనన్నారు.

కొన్ని నాణేలను ఎవరైనా భద్రపరుచుకున్న విషయాన్ని ప్రభుత్వంవద్ద సమాచారం లేదని శ్రీ భట్టం అన్నారు పర్యవేక్షణ క్రింద తవ్వకాలు సాగుతున్నాయి. విహారం కూడా ఎర్పాటు చేయటం జరిగింది. ఈ ప్రాంత చరిత్ర ప్రాధాన్యతను నిర్ధారించేందుకు రెండు నాణాల వ్యవధినపరుచుంది అనిమంత్రి అన్నారు.

నాణేలు అప్పగించిన వారికి బహుమతులిచ్చే విషయాన్ని జిల్లా కలెక్టర్‌కు అప్పగించడం జరిగిందన్నారు.

రెండవ హరి హరుడి కాలానికి సంబంధించినవి మినహా విజయనగర సామ్రాజ్యానికి సంబంధించిన యితర నాణేలు రాష్ట్రప్రభుత్వంవద్ద వున్నాయి ప్రస్తుతం లభించిన రెండవహరిహరుడికాలానికి సంబంధించిన శ్రీ పాన్ని భద్రపరిచేస్తుంది. విజయనగర సామ్రాజ్యానికి సంబంధించిన మూడువేల నాణేలు యిప్పుడు ప్రభుత్వంవద్ద వున్నాయి. కొత్తగా కనుగొన్న నాణేలనుకూడా త్వరలో మ్యూజియంలో ప్రదర్శిస్తారు.

శాంతిభూషణ్, దినేష్ సింగ్, రంగా నామినేషన్లు

న్యూఢిల్లీ, జూలై 7

వివిధ రాష్ట్రాలనుండి రాజ్యసభకు జరుగనున్న ఉప ఎన్నికల్లో అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలుచేసినవారిలో కేంద్ర వ్యవసాయశాఖమంత్రి శ్రీ శాంతిభూషణ్, మాజీ విదేశాంగమంత్రి శ్రీ దినేష్ సింగ్ (జనతా), శ్రీ ఎన్. జి. రంగా (కాం) వున్నారు.

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ నియోజక వర్గం నుండి ఐదు పట్లకు నామినేషన్లు వేసిన ఐదుగురు జనతా అభ్యర్థులలో ముగ్గురు పోటీ లేకుండా గెలుపొందినట్లు వున్నారు. వారు అలహాబాదు హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. బి. అస్థానా, ప్రేమ్ మనోహర్ వరేంద్ర సింగ్.

లోక్‌సభకు ఎన్నికైన శ్రీ రాజ్‌నారాయణ్ రాజీనామా వల్ల ఏర్పడ్డ ఖాళీకి శ్రీ శాంతిభూషణ్, శ్రీ చంద్ర శేఖర్ స్థానానికి శ్రీ దినేష్ సింగ్ నామినేషన్లు వేశారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజీనామా వల్ల ఏర్పడ్డ ఖాళీకి ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యుడు కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ యస్. జి. రంగా నామినేషన్ వేశారు.

పశ్చిమ బెంగాల్ నుండి ఖాళీ ఏర్పడ్డ ఒక సీటుకు శ్రీ ఆనంద పదక్ (మార్క్సిస్టు) ఒక్కరే నామినేషన్ వేశారు.

బన్సీలాల్ మాజీ కార్యదర్శి అరెస్టు

చండీగఢ్, జూలై 7

మాజీ కేంద్ర రక్షణ మంత్రి శ్రీ బన్సీలాల్ వద్ద పనిచేసిన మాజీ పర్సనల్ అసిస్టెంట్ శ్రీ ఆర్. సి మెహతాను నిన్న పరీనాబాద్ వద్ద పోలీసులు అనిషీత, అవినీతి దుర్వినియోగం ఆరోపణలపై అరెస్టు చేశారు.

హర్యానా ముఖ్యమంత్రిగా శ్రీ బన్సీలాల్ పనిచేసినప్పుడు శ్రీ మెహతాని పర్సనల్ అసిస్టెంట్‌గా పనిచేశారు. జూలై 4 వ తేదీన అయనపై కేసును రిజిస్టరు చేసిన తరువాతనుండి ఆయన రాజకీయాలను పోలీసులు కనిపెడుతున్నారు.

హర్యానా మాజీ ముఖ్యమంత్రి అరెస్టు

చండీగఢ్, జూలై 7

మాజీ కేంద్ర రక్షణ మంత్రి శ్రీ బన్సీలాల్ పనిచేసినప్పుడు శ్రీ మెహతాని పర్సనల్ అసిస్టెంట్ శ్రీ ఆర్. సి మెహతాని నిన్న పరీనాబాద్ వద్ద పోలీసులు అనిషీత, అవినీతి, దుర్వినియోగం ఆరోపణలపై అరెస్టు చేశారు.

హర్యానా ముఖ్యమంత్రిగా శ్రీ బన్సీలాల్ పనిచేసినప్పుడు శ్రీ మెహతాని పర్సనల్ అసిస్టెంట్

విశాలాంధ్ర
1977 జులై 8 శుక్రవారం

జూనియర్ డాక్టర్ల సమ్మె

రాష్ట్రంలోని ఎనిమిది వైద్యకళాశాలల్లోని సుమారు 2000 మంది జూనియర్ డాక్టర్లు, హౌస్ సర్జన్లు, పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులు జులై 4 వ తేదీ అర్ధరాత్రినుండి సమ్మెచేస్తున్నారు. వీరికి సానుభూతిగా వైద్యవిద్యార్థులు కూడా సమ్మె ప్రారంభించినట్లు వార్తలు వస్తున్నాయి. ఇందువలన ఆస్పత్రులలో పని నిలిచిపోవడం, రోగులు యిబ్బందికి గురికావడం తప్పదు

సమ్మె చేసేవారు ప్రభుత్వోద్యోగులు కారని వృత్తి రీత్యా ఈ సమ్మె న్యాయసమ్మతమైనది కాదని, వారి కోర్కెలు ఆచరణ యోగ్యమైనవి కావని వైద్య ఆరోగ్యశాఖా మంత్రి చేస్తున్న వాదనలు ఈ సమస్యను పరిష్కరించేందుకు తోడ్పడవు.

జీవనవ్యయం పెరుగుదల దృష్ట్యా ఉదయించిన స్టైపెండుల పెంపుదల సమస్యను ప్రభుత్వం త్రోసివేయడం తగదు. దీనిని సానుభూతితో పరిశీలించడం అవసరం.

అదే విధంగా మెడికల్ గ్రాడ్యుయేట్లందరికీ ఉద్యోగాలు కల్పించాలన్నది వారు కోరుతున్న రెండవ ప్రధాన కోర్కె. అందరికీ ప్రభుత్వమే ఉపాధి కల్పించాలంటే అది సాధ్యమా? అని మంత్రి అంటున్నారు. ఇదే సమయంలో వైద్య, ఆరోగ్యశాఖ పద్దుపై శాసనసభ చర్చ సందర్భంలో నేడు జిల్లా, తాలూకా స్థాయి ప్రభుత్వ ఆస్పత్రులలో గ్రామీణ ప్రాంతాలలో వైద్య సౌకర్యాలు ఎంత వెనుకబడి ఉన్నాయో విదితమవుతూనే ఉంది. గ్రామసీమలకు డాక్టర్లు వెళ్లాలని మంత్రులు ఎప్పుడూ ఉపన్యాసాలు, నీతిబోధలు చేస్తూనే ఉంటారు. అయితే గ్రామసీమలలో ప్రాథమిక జీవిత సౌకర్యాలు, ప్రజాతంత్ర వాతావరణం, గృహవసతి, ఆస్పత్రులకు తగు మందులు, వైద్య పరికరాల సప్లై మున్నగు విషయాలలో ప్రభుత్వం తగు శ్రద్ధ చేయని ఫలితంగానే పల్లెటూళ్లకు మెడికల్ గ్రాడ్యుయేట్లు ఎక్కువగా పోవడానికి వెనుకంజ వేస్తున్న విషయమూ విదితమే.

ఒకవైపున ప్రజలకు వైద్యసౌకర్యాల కొరత, మరొకవైపు డాక్టర్లకు నిరుద్యోగం నేటి ఆర్థిక సామాజిక వ్యవస్థలోని రుగ్మతలకు చిహ్నం. అందుచే నేటి ఆర్థిక, సామాజిక వ్యవస్థలో అనివార్యంగా రావలసిన మార్పులకు, వైద్య విద్యార్థుల, జూనియర్ డాక్టర్ల కోర్కెలకు ఉన్న సంబంధాన్ని కూడా గుర్తించినప్పుడు, ప్రభుత్వం మరికొంత విజ్ఞతతో, దూరదృష్టితో సానుభూతితో వారి కోర్కెలను పరిశీలించి సాధ్యమైనంత త్వరలో వారి సమ్మెను విరమింపజేయడం సముచితం కాగలదు.

విజయవాడలో పౌర సౌకర్యాలు

రాష్ట్రంలో పట్టణాల అభివృద్ధి కార్యక్రమాలు, పౌర సౌకర్యాలు ఎంత వెనుకబడిఉన్నవో తెలుసుకోడానికి ఇంతవరకు ప్రత్యక్ష ఉదాహరణగా ఉన్న విజయవాడలో ఇటీవల కొంత పట్టణాభివృద్ధి జరుగుతూండటం హర్షించదగిన విషయం.

ఆక్రమణలతో లగింపు-రోడ్లపునర్నిర్మాణం, కొన్ని వంతెనల నిర్మాణం, కాలువగట్ల అపరిశుభ్రస్థితి తొలగింపు, పురపాలక సంఘ ఆదాయాన్ని పెంపొందించేచర్యలు వ్యాపారసముదాయాల నిర్మాణం మున్నగునవి పేర్కొనదగిన కొన్ని విషయాలు. ఈ విషయాలకు చొరవ తీసుకొన్నవారిని ప్రజలు తప్పక అభినందించుతారు. అయితే ఇది ఇంతటితోనే ఆగిపోకుండా ఇతర పౌర సౌకర్యాల విషయాలకు ఈ అభివృద్ధి కార్యక్రమాలు విస్తరించి, తగినంత మంచినీటి సరఫరా, మురికివాడలలోని వారికి కనీస వౌలిక సౌకర్యాలు, పట్టాలు, వారికి కనీస సౌకర్యాలతో పునరావాస స్థలాలు, పట్టాలు, వారికి కనీస సౌకర్యాల కల్పన, రోడ్ల ప్రమాదాల నివారణకు చర్యలు, విజయవాడకు వచ్చిపోయే సుమారు లక్షమంది జనాభాకు పట్టణంలోని అన్ని కూడలి ప్రదేశాల్లో పారిశుద్ధ్య సౌకర్యాలు, పార్కులు మున్నగునవి విషయంలో ఇంకా ఎంతో శ్రద్ధ వహించవలసి ఉంది.

రాష్ట్ర ప్రభుత్వమూ పురపాలక సంఘ అధికారులూ, విజయవాడలో ప్రారంభమైన అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించినప్పుడే ఇదొక పెద్ద అపరిశుభ్ర నగరం అనే అపఖ్యాతితో లగుతుంది.

గుంటూరుజిల్లాలో జులై 15 నుండి

చేత కార్మికుల రిలే నిరాహారదీక్షలు

(ప్రతిపక్ష చేనేత కార్యకర్తల సమావేశం నిర్ణయం)

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు జులై 7 గుంటూరు జిల్లా కలెక్టరు కార్యాలయం ఎదుట జులై 15 నుండి రిలేనిరాహార దీక్షలు చేయాలని జిల్లా అఖిల పక్ష చేనేత కార్యకర్తల సమావేశం తీర్మానించింది.

ఈ సమావేశం శ్రీ బి. లోలు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు అనూరి శ్రీమన్నారాయణ, రామనాథం సీతారామయ్య, అందె సుబ్బరాయుడు, చిమ్మన నాగభూషణం, విజ్ఞప్తి చేసింది.

చేనేత పరిశ్రమలో సంక్షోభ పరిస్థితులు

చేనేత నిత్యావసర ముడి సరుకులైన నూలు రంగులు, రసాయనాలను చేనేత పరిశ్రమ అవసరాలనుతీర్చే విధంగా ఉత్పత్తి చేసి, వాటిధరలనుఅదుపులోఉంచడంప్రభుత్వ కర్తవ్యంగా వుండాలనిమనదారియనంవత్సర ప్రణాళిక అన్నింటిలో నూ స్పష్టం చేయటం జరిగింది. అయితే, వాస్తవానికి జరిగిందేమిటి ? మొదటి పంచవర్ష ప్రణాళికలో నూలు కొంత వల్ల కంట్రోలు విధించితే, ధ్లాకు మార్కెట్టులో జాళి మిల్లులవారూ, నూలు వర్తకులూ విపరీత ధరలను గుంజి, చేనేతను పీడించి అనారాలాభాలు నొక్కిచారు.

ఎన్టీలకు, ప్రొఫెషనల్ నిత్యావసరాలకు సిపాయిల పాతివడికై రెండవ పంచవర్ష ప్రణాళికలో నాటి కేంద్ర మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి సారధ్యంక్రింద "ప్రభుత్వ నూతన వస్త్ర విధానం" అమలు జరిగింది. అంతకుముందు చేనేత రక్షణకు "నెమ్ము ప్రణాళికలు" 1954 నుండి తాత్కాలిక ప్రయోజనాల నుద్దేశించి అమలు జరిగాయి ఈ నెమ్ము ప్రణాళికలకూ, 2 వ ప్రణాళిక నూతన వస్త్ర విధానానికీ మౌలిక సూత్రాలు చేరా వున్నవి. నెమ్ము ప్రణాళికలు తక్షణ ప్రయోజనాన్ని నివారించేందుకు ఉద్దేశించబడితే, రెండవ ప్రణాళికచేనేతపరిశ్రమ దీర్ఘకాలిక అభివృద్ధి దృష్టిని రూపొందించుటకు ప్రాధాన్యత కలిగినట్లు చెప్పబడింది. అల్పాదాయవృత్తి పరిశ్రమగావున్న చేనేతను అధికాదాయం కల్పించేదిగా త్వరితగతిని మార్చివేయాలని చెప్పి ఈ రంగంలో పనిచేయు మగ్గాలను వేగంగా నిర్మించాలన్నారు. తద్వారా కార్మికశక్తి పెరుగుదల పరికరంతో అధాయాదాయాన్ని కొంతవరకైనా స్వీకరించింది. ప్రభుత్వ వస్త్రవిధానం. కాని ప్రొఫెషనల్ మహాలనోబిస్ ఇందుకు భిన్నమైన ప్రతిపాదనలు చేశారు. రెండవ ప్రణాళిక ముసాయిదాలో శ్రీ మహాలనోబిస్ చేసిన సూచనల ప్రకారం గ్రామీణ విద్యుద్యోగవిద్యాలను దృష్ట్యా చేనేత రంగంలో తొందరపడి పవరు మగ్గాలు ప్రవేశ పెట్టరాదని, ఈ పరిశ్రమ ఉత్పత్తి శక్తిని పూర్తిగా వినియోగించుకోవటం తక్షణావసరమని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని అప్పటి ప్రణాళికా సంఘం కూడా పొక్కిం చెప్పుతూ చేనేత మిల్లులకూ మధ్యగల పోటీని నివారించుటకు "జాళి మిల్లులనూలుధరలకూ" అదుపులో పెట్టడం. ముడి పదార్థుల ధరల వ్యత్యాసాలను తొలగించేందుకు చేనేతకు "సబ్సిడీలు ఇవ్వటం ప్రభుత్వం బాధ్యతగా నెరవేర్చాలని స్పష్టంచేసింది. అయితే, ప్రభుత్వము మాత్రం శ్రీ కనుంగో సిఫార్సులతో తలగ్గింది. ముడి పదార్థుల ధరలపై సబ్సిడీలు యివ్వటానికి బదులు, చేనేత వస్త్ర విదుదలకు ప్రోత్సాహాన్ని చేస్తుందనుమాత్రం "రిబేటు" పద్ధతి ప్రవేశ పెట్టబడింది. ఇందువల్ల కొమగోలు దార్లకు కొంత ప్రోత్సాహాన్ని కల్లుతుందే తప్ప, చేనేత పరిశ్రమకు నూలు ధరల భారం తగ్గదు. చేనేత కార్మికుల దీర్ఘప్రయోజనాలు మెరుగుపరచేందుకు రిబేటు పథకం దోహదకారి కాజాలదు. అందుకే 2 వ ప్రణాళికలో కూడా నూలు ధరల సమస్యపై ఆందోళన నాగించక తప్పలేదు. అలానే మూడు, నాలుగు పంచవర్ష ప్రణాళికలలో కూడా పెట్టుబడిదారీ జాళి మిల్లుల నూలు ధరల పైశాచిక విహారంతో చేనేతరంగం దీన స్థితిని గడపింది.

చివరకు చేనేత పుష్కలమైన వత్తిడి కారణంగా 1972 లో ఫార్మెమెంటరీ కమిషన్ను ప్రభుత్వం నియమించి నూలు ధరలు పరిష్కరించి సమస్యలపై సూచనలుచేయ యవలసినదిగా కోరింది. ఈ కమిషన్ క్రింది విధంగా స్పష్టంచేసింది:

"వస్త్ర నూలు ధరలను 1970 నాటి స్థాయిలో నిర్ణయించాలని. మేలురకం నూలు ధరలను 1969 ఫ్యూచర్ ధరల స్థాయిలో

శ్రీ అల్లిక తాతాచార్యులు

సంయుక్త కార్యదర్శి,
ఆంధ్రప్రదేశ్ చేనేత సంఘం

వుండాలని, నూలను అత్యావసర సరుకుగా ప్రకటించి నూలు పంపిణీ ప్రభుత్వం క్రమబద్ధం చేయాలి.

ప్లానింగ్ కమిషన్ సిఫార్సుల ప్రకారం 60 నెంబరు పాడా, పేలరకాల నూలు దులు10పాస కద్దుకు రు 59లనుంచి రు 65 10 లు 40 నెంబరు రు. 42.5 నుంచి రు.46 15లు, 26 నెం. రు. 32లు నుంచి రు. 37-35 లు - 0 నెంబరు రు. 28-20 ల నుంచి రు.3 5-40 లు 80 నెంబరు రు.90-05లు నుండిరు 96-లు 40 లు నూలు ధరలను స్థిరీకరించవలసియున్నది. కాని, ప్రభుత్వం దళారీలు వారి వత్తిడికి లొంగి కమిషన్ సిఫార్సులను గాలికి వదిలిపెట్టింది పరిశీలనగా నూలుధరల సమస్య అప్పటినుంచి మింత విస్మరించింది.

గత అయిదారు సంవత్సరాలుగా 1969 70 నాటి ధరలకు 40 శాతం పెరిగితే 1975 అత్యావసర పరిస్థితి తర్వాత కాలంలో గడచిన 22 మాసాలలోను, మరో 40 శాతం ధరలు అధికంగా పెరిగాయి.

ప్రస్తుత నూలు ధరలు పరిశీలిస్తే ఈ విషయం స్పష్టం కాగలదు. 80 నెంబరు రు 176-00. లు, 60 నెంబరు రు. 139-50 పైసలు, 40 నెంబరు రు. 110 అలానే తక్కిన ముతక రకం నూళ్ళకు కూడా ధరలు పెరిగాయి.

శివరామన్ కమిటీ సిఫార్సులను దృష్టిలో వుంచుకుని, ప్లానింగ్ కమిషన్కూడా 5 వ పంచవర్ష ప్రణాళికలో చేనేత పరిశ్రమ పాలిన 300 కోట్ల మీటర్లవస్త్ర ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్వహించుటకు వీలుగా అడ్డీ నూలును దారి మిల్లులు ఉత్పత్తి చేయాలని స్పష్టం చేసింది. ఈ మేరకు టెక్స్టైల్ కమిషనర్ కూడా ఉత్తరువులు జారీచేయడం జరిగింది. అయితే ప్రభుత్వ ఆదేశాలను సహకారం జాళి మిల్లుల వారు పాటించేయందా వారి స్వార్థ ప్రయోజనాలను యథేచ్ఛగా నెరవేర్చుకుంటూ, పైగా, ప్రభుత్వానికి చెప్పిందవలసిన నూలు ఉత్పత్తి సంకలనాలు కూడా హరించి వేస్తూ వచ్చారు

ఈ అస్తవ్యస్త పరిస్థితులను, జాళిమిల్లుల దోపిడిని ఫలితంగా నిర్మూలించేందుకు మొత్తం నేత్రైన్ ఎన్నికలను దూరిదుం చేయాలని డిమాండును రమ్యూనిపరిశ్రమ, తిరిగి ప్రభుత్వ వామపక్షాలతో దాటు, అధికారిత చేసిన సహాయ్య, ఆంధ్రప్రదేశ్ చేనేత సంఘం కూడా ప్రభుత్వ దృష్టికి చేరడం జరిగింది.

వస్త్రోత్పత్తి రంగం

దేశంలో వస్త్ర కీలకపరిశ్రమలనిర్మాణం ప్రభుత్వ రంగ నిధి. ప్రభుత్వపరిధిలో వ్యవస్థలను పటిష్టం గావించుతూ, మరోవైపు, ఉపాధి కల్పనకూ, పేదరికాన్ని నిర్మూలించుటకూ చేనేతవంటి జటిల చేతి పరిశ్రమలకు ప్రాధాన్యత కల్పించి, దేశంలో ఆర్థిక స్వావలంబనను సాధించటం అవసరమని, ఇందుకు అనుగుణమయిన లక్ష్యంతో జాతీయార్థిక విధానాన్ని రూపొందిస్తే విధంగా మన పంచవర్ష ప్రణాళికలు ప్రణాళికయంగా వుండాలని 1974 లో 5 వ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాలో ప్లానింగ్ కమిషన్ పేర్కొనింది.

అయితేదివరకు జరిగిందేమంటే, మిల్లుల అధునిక వస్త్రోత్పత్తులు రాయలుగా పెరిగాయి. వస్త్రమగ్గాల ఉత్పత్తులు కొత్తగా రంగంలో ప్రవేశించాయి. ఈ రెండింటి పోటీ చేనేతను చిక్కుల పాలిచేసింది. అయినా కాలగతిని మిల్లులు, వస్త్రమగ్గాలు సహకార సంస్థారంగా మునిగిపోక తప్పలేదు. ఇలా ఎందుకు జరిగింది? రెండవ ప్రణాళిక సంకల్పించిన సంస్కరణలు కాగితాలకే పరిమితమైనాయి. ఆశించిన విధంగా ఆర్థిక, సాంఘిక లక్ష్యాలు నెరవేరలేదు. ప్రత్యక్ష పన్నులద్వారం వసూలపైనే పడింది. దిగుమతుల వస్తువుల దరల భారం కూడా అధికాలంలో పెరగడంవల్ల ప్రజల జీవన వ్యయ ప్రమాణాలను కృంగదీసింది. తత్ఫలితంగా తలసరి సగటు వస్త్ర వినియోగ స్థాయి దాదాపుగా క్షీణించింది, సెషనల్ డెవలప్‌మెంటు ఎంక్వయిరీ కమిషన్ అని పిలవ కాంపుల్ సర్వేలో సగటు వస్త్ర వినియోగ స్థాయి [18 గజాలు అంటగా] 8 గజాలకు పడిపోయిందని వెల్లడయింది, దిన్ని బట్టి దగిన మధ్య తరగతి వర్గాలలో గరిష్ట వస్త్ర వినియోగ స్థాయిని ప్రత్యేకంగా పరిశీలిస్తే అనకత్యాక పేద ప్రజల వినియోగ స్థాయి 8 గజాలు కూడా వుండకపోవటం స్పష్టమైంది. దీనితో దారియ వస్త్ర మార్కెట్ సంక్షోభంలో పడిపోయింది. మరోవైపు పడికి ఎగుమతుల ఆక్యం కూడా నెరవేరలేదు.

"ఎవరు మగ్గాల రంగంలో పెద్ద చిన్న తరగతుల యూనిట్లకూ విధించే వ్యత్యాసపన్నులు విధానంవల్ల వచ్చే ఆదాయం కన్నా, అన్ని మగ్గాలకూ ఒకే విధమైన పన్నుల విధానాన్ని అనుసరిస్తే, చేనేత అభివృద్ధి పథకాలను అనుసరిస్తాన సొమ్ము కన్నా, హెచ్చు మొత్తం వసూలు కాబడి కొంత భాగాన్ని ప్రభుత్వ ఖజానాకు కూడా జమ్మించే అవకాశ మున్నది. దీనితోబాటు చేనేత సహకార రిట్ల సోటీ కూడా కొంత తగ్గి చేనేతకు నూర్కెట్టు పెరిగే అవకాశం లభించగలదు. అని శివరామన్ కమిటీ తెలిపింది. కాని గత కాంగ్రెసు ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా మిల్లుల వారికి మరికొన్ని అవసరపు రాయితీలను కల్పించింది అంతకు ముందున్న ఆంక్షలను సవరించి మరిన్ని సవరణ మగ్గాలు అనధికారికంగా ఎప్పుడే అనకాలాలను కల్పించింది. అందువల్లనే క్రమంగా చేనేత వస్త్ర నిల్వల సాంద్రదాయం సాధారణసంక్షోభంగా తయారైంది. చేనేత భవిష్యత్తు అయోమయం తయారైన ఎటు దారితీస్తుందోనని సర్వత్రా ఆందోళన వ్యాపించింది. ఇప్పటికే సూరీడు పేదర్లు. సంఘాలూ తమ చేనేత ఉత్పత్తి రకాలకు గిట్టుబాటుగాక, ఆ రకాలకు స్వస్తి చెప్పి సవరు మగ్గాలవైపు మళ్లుతున్నారు. ఎగుమతి రకాల వస్త్రోత్పత్తులు చేయించే సంస్థలకు తగినాడు క్రమంగా మాస్టరు వీవర్లరంగం ఒక ఫ్యాషన్‌గా మారిపోతున్నది. ఇందువల్ల ఎగుమతి రకాల ఉత్పత్తి ప్రమాణం అవసరాలకు మించి అధికంగా పెరగడంవల్ల చివరకు తగ్గుత్తిరంగంకూడా సంక్షోభంలో పడి చేనేత కార్మిక విరుద్యోగం సంభవించే ప్రమాదకర సూచనలు గోచరిస్తున్నాయి.

ఈ పరిణామాన్ని గమనిస్తూ వచ్చిన ఆంధ్రప్రదేశ్ చేనేత సంఘం, ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలకు వ్యతిరేకంగా, చేనేత పరిశ్రమకు జాతీయార్థిక విధానంలో నిర్దిష్టమైన స్థానాన్ని కల్పించేందుకు కొన్ని సూచనలు చేసింది. 1974 లో జీరాలో జరిగిన అఖిల భారత చేనేత సదస్సు కూడా, ప్రదేశ్ చేనేత సంఘ సూచనలకు సమగ్రతను కల్పించి, ఈ దిగువ ప్రతిపాదనల ప్రాతిపదికపై "సమగ్ర వస్త్ర విధానాన్ని" తిరిగి రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

[సశేషం]

పెట్రోలు ధర తగ్గింపుకు విజ్ఞప్తి

లోక్‌సభలో వలువురు సభ్యులచే

న్యూఢిల్లీ, జులై 6

ఆర్థిక వ్యవసర పూత మిచ్చేందుకు, ఎరువు సాకర్యాలను అధికంగా సృష్టించేందుకుగాను పెట్రోలు ధరను తగ్గించాలని నేడు లోక్‌సభలో సీపీఐ కాంగ్రెసేతర సభ్యులు శ్రీ ఉ. వి. అలగేశన్ డిమాండ్ చేశారు.

పెట్రోలియం, రసాయనాలూ, ఎరువుల మంత్రిత్వశాఖ పద్దులపై చర్చను ప్రారంభిస్తూ పెట్రోలు, డీసెల్ ఆయిల్ ధరల తగ్గింపు ఆటో మొబైల్, దాని అనుబంధ పరిశ్రమలకూ సంక్షోభాన్ని విస్తరిస్తుందని అయనన్నాడు.

కేంద్ర పెట్రోలియం, రసాయనాల మంత్రి శ్రీ జగజీవన్ రామ్ సమాధానంగా పెరుగుతున్న వస్తువులకు అనుగుణంగా ఈ ధరలు పెరిగాయని తెలిపారు. ఇప్పటికే పెట్రోలు ధరలు తగ్గించడం జరిగిందని, ఇంకా తగ్గించడం సాధ్యపడదని తెలిపారు.

జులై 16, 17 తేదీల్లో దేవాదాయ భూముల కౌలుదార్ల మహాసభ

జయప్రదం చేయాలని శ్రీ వై. వి. కృష్ణారావు విజ్ఞప్తి

హైదరాబాద్, జులై 7

దేవాదాయ, ధర్మాదాయ భూములను హస్తగతం చేసుకుంటున్న రైతుల సమస్యలను పరిష్కరించేందుకు జులై 16, 17 తేదీల్లో రాజమండ్రిలో జరుగనున్న మహాసభను విజయవంతం చేయాలని ప్రదేశ్ రైతుసంఘ అధ్యక్షులు శ్రీ వై. వి. కృష్ణారావు విజ్ఞప్తి చేశారు.

పేలాడిగావున్న దేవాలయ భూముల కౌలుదార్లు పెద్దసంఖ్యలో పాల్గొనాలని శ్రీ వై. వి. కృష్ణారావు కోరారు. ప్రతినిధులుగా హాజరయ్యేవారికి రు. 2 ల ప్రతినిధి రుసుం అభ్యర్థనసంఘం నిర్ణయించింది.

ఈ భూములు సాగుచేస్తున్న రైతులు తరపున ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం నిరంతరం పోరాడుతూనేవున్నప్పటికీ ప్రభుత్వం ఇంతవరకు వారి సమస్యలను పరిష్కరించలేదు. దీనితో కౌలుదార్లు ఆందోళనచెందుతున్నారు. మఠ సంస్థలు దేవాలయభూముల నుండి కౌలు వసూలుచేసేపద్ధతి కొనసాగింపు అనాదర పద్ధతులకు దారితీస్తున్నది. పైగా ఈ పద్ధతి రైతులకు అనేక సమస్యలను, ఇబ్బందులను సృష్టిస్తున్నది. అందువల్ల ఈ పద్ధతికి స్వస్తిచెప్పి సేద కౌలుదార్లకే స్వాయత్తమైన దరలను భూములను కేటాయించాలని. తద్వారా వచ్చే డబ్బులో దేవాలయాలను నిర్వహించవచ్చునని రైతు సంఘం తెలియచేసింది.

ప్రస్తుత వద్దతి దేవాలయాలను, కౌలుదారులను రెండింటినీ నష్టపరుస్తుందని, దీనివల్ల ఆలయాలకు ఆదాయం తగ్గిపోతుందని, కౌలుదారులు కూడా నష్టపోతారని సభ్యులు పేర్కొన్నారు. ఈ సమస్యపై ఆలయాలకు ఆదాయం పెరగడానికి, కౌలుదారులకు న్యాయం జరగడానికి ఉపయుక్తమైన సూచనలు చేయాలని కోరారు.

ఈ సభకు అధ్యక్షత వహించిన శ్రీ పి. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, ఆలయ భూములు కౌలుదారులు సాగుచేస్తున్నారని, వారికి పట్టాలు ఇవ్వాలని, ఆలయ భూములు కౌలుదారులక

{తనిధులు కావలెను

...తము పైగాని, కవిసమైగా ...చేయుటకు స్త్రీ, పురుషులుండి ...కొరుచున్నాము

సేవ పూర్తి వివరములకు వ్రాయండి

ఆంధ్రప్రదేశ్ సేవింగ్ & ఫైనాన్సు

పి బి నెం 47 రాజమండ్రి-533101

దావా సమన్లు

మా॥ శ్రీ॥ కొత్తగూడెం

మునసబు కోర్టులో

S C. No. 140 of 1976

పెద్దిరెడ్డి శాంతిరెడ్డి . వాది

మరియు

ఎన దేవదానురెడ్డి s/o నత్తు R/o పాల్వంచ కొత్తగూడెం తాలూకా ప్రతివాదికి . వాది దాఖలు చేసుకొన్న పిటిషనుపై దావా వేశారు మీరు ది 30 7 77 తేదిన హాజరై అడ్వకేట్ నియమించుకొనవలసిన లేదా మీ నిర్లక్ష్యమందు విచారణ చేసి తీర్మానించబడునని యిందుమూలముగా తెలుసుకొనవలెను

సం॥ బొల్లేపల్లి లక్ష్మీనారాయణ BALLB. వాది అడ్వోకేటు

కొత్తగూడెం కాలనీ పోస్టు

సామర్లకోట మునిసిపాలిటీ

టెండరు నోటీసు

Rc No. 1015/77 c2 D 6 7.77

1977-78 సంవత్సరానికి మునిసిపల్ హోమియో ఆసుపత్రికి కావలసిన మందులను యిండియన్ మెడిసన్ డైరెక్టరు వారిచే అమోదించిన కంపెనీల నుండి సీలు వేసిన టెండరు తేదీ దిగువ వారిచే తేది 23 7 77 వరకు కోరబడుచున్నవి అమోదించిన ధృవపత్రము జత పర్చినదైనవలెను లేదో విచారించబడును

టెండరు షెడ్యూలు పారము మునిసిపల్ ఆఫీసులో రు 2/ 22 7 77 లోగా కట్టి పొందవచ్చును

దరావత్తు రు. 50/.

సం॥ ఒ. వి. సుబ్రహ్మణ్యం

కమిషనరు & స్పెషలాఫీసరు

సామర్లకోట 6 7 77

చీప్ టెండరునోటీసు.

విశాఖపట్నం-ఇందిరాగాంధీ జాలాశయం పాడ్కు-లో కెంటీను నడుపుటకుగాను వీలు వేయుటకు టెండరులు ఇందిరాగాంధీ జాలాశయం పాడ్కు, క్యురేటరు వారిచే కోరబడుచున్నవి.

కెంటీను ఒక సంవత్సరమునకు కాంట్రాక్టు ఇవ్వబడును

టెండరులు పెట్టదలచుకొన్నవారు రూ 300/. డిపాజిట్టు పెట్టవలెను మరియు టెండరు మొత్తం నెలకు రూ 100/- కి రూ 10/- ల ఎంతున సెక్యూరిటీ డిపాజిట్టు కట్టవలెను

యితర వివరములు, షరతులు, విశాఖపట్నం యిందిరాగాంధీ జాలాశయం పాడ్కు క్యురేటరు వారి ఆఫీసు నుండి పొందవచ్చును

టెండరు స్వీకరించు తేదీ 14-7-77 మధ్యాహ్నం 2 గం

టెండర్లు తెరువబడు తేదీ 14-7-1977 మధ్యాహ్నం 4 గం

స్థలము

క్యూరేటరువారి కార్యాలయం

ఇందిరాగాంధీ జాలాశయం పాడ్కు, విశాఖపట్నం 10

IPR 661/77.

మునిసిపల్ ఆఫీసు, పాలకొల్లు

ఆర్ ఒ సి నెం 3001/77-ఇ1 తేదీ 2-7-1977

టెండరు నోటీసు

ఈ దిగువ సదుపరించిన పనులకై సీలువేయబడిన టెండర్లు ది 23-7-1977 వ తేదీ శనివారం సాయంత్రం గం 4-00 ల వరకు మున్సిపల్ కమిషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు వారిచేగాని వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరింపబడును. 25 వ తేదీ సాయంకాలము గం 4-15 వి.లకు టెండర్లు తెరువబడును.

ది 21-7-1977 వ తేదీ గురువారం సాయంత్రం గం 4-00 ల వరకు ప్రతి పని కి రు. 5.15 పైసలు చొప్పున మున్సిపల్ ట్రెజరీలో చెల్లించి టెండరు షెడ్యూలు మరియు పెండ్లు పత్రాలు మున్సిపల్ ఇంజనీరింగ్ వారి కార్యాలయము నుండి పొందవచ్చును.

పని నెం.	పని వివరము	అంచనా	దరావతు	గడువు
1	వార్డు నెం 1 వ వీధిలోని నెం ఎస్ 8/1, 14/4/1 నుండి ఎలక్ట్రికల్ పోలు వరకు సింగోడియన్ స్కూలుకు ఎదురుగా, గల రోడ్డు మెయిన్ టెయిన్ చేయుట	రు. 10 000/.	500/-	నెలదినములు
2	వార్డు నెం 1 వ వీధి జంక్షన్ నుండి ఎలక్ట్రికల్ పోలు నెం ఎస్ 8 4/8 11 వరకుగల రోడ్డు పెప్పర్ పేవ్డు చేయుట.	11,400/.	570/-	"
3	మావుళ్లమ్మ పేట మెయిన్ రోడ్డుకు మావుళ్లమ్మగుడి వెనుక రోడ్డుకు మధ్యగల గ్రావెల్ రోడ్డు నందు మెయిన్ టెనెన్సు చేయుట	11 700/.	585/-	"
4	మున్సిపల్ పార్కులకు పిల్లల ఆటవస్తువులు సమకూర్చుట	15 000/	750/-	"
5.	Supply of Water tanker of 700 to 800 Gallons Capacity mounted on four wheeled trailor.	10 000/.	500/-	"

(సం.) డి. ఆర్. గోపాల్ పట్నాయక్

కమిషనర్ మరియు స్పెషల్ ఆఫీసరు.

అంధబాలల పాఠశాల భవన ప్రారంభోత్సవం

నెల్లూరు, జులై 7

అంధ బాలల పాఠశాల "విశ్వభారతి" నూతన భవనానికి శ్రీ వాకాటి పండరిపట్టి ప్రారంభోత్సవం చేశారు

ఈ భవనాన్ని రు 5 లక్షల వ్యయంతో నెల్లూరు లయన్స్ క్లబ్ నిర్మించింది 1974 లో బధిరులు బాలలతో ప్రారంభించిన యీ పాఠశాల లో ప్రస్తుతం 20 మంది పూర్వాశ్రమ పాఠశాల వ్యవస్థాపకులయిన శ్రీమతి రాజమ్మ తెలియచేశారు పాఠశాల నిర్వహణకు ప్రభుత్వం మరింతగా నిధులు సమకూర్చాలని విజ్ఞప్తి చేస్తూ లయన్స్ క్లబ్ సహాయానికి కృతజ్ఞతలు తెలియ చేశారు

లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ వి. సుబ్బరామయ్య, శ్రీమతి వి వంకటమ్మలు ప్రసంగించారు కలెక్టరు శ్రీ వి అర్జునరావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

వి ఆర్. కాలేజీలో ఆంధ్ర బ్యాంకి బ్రాంచి

స్థానిక వి. ఆర్ కాలేజీ ఆవరణలో ఆంధ్ర బ్యాంకి బ్రాంచి ఎక్స్టెన్షన్ కౌంటరును నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ అర్జునరావు ప్రారంభోత్సవం చేశారు.

అతిథులకు బ్యాంకు రీజనల్ మేనేజరు శ్రీ యం. వి. యస్ కె చైతన్యులు స్వాగతం చెప్పారు కాలేజి కార్యదర్శి శ్రీ మేనకూరు అచి శేషారెడ్డి కూడా సభలో మాట్లాడారు.

మహిళల మెడికల్ కాలేజీకి పౌరసభ నిర్ణయం

నెల్లూరులో మహిళా మెడికల్ కాలేజీ పారంభించేందుకు సర్ సి.పి. రామస్వామి అయ్యర్ ఎడ్యుకేషన్ ట్రస్టు ప్రారంభించిన కృషికి కొడ్డాటు నివ్వాలని మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి అధ్యక్షతన సమావేశమైన పౌరసభ నిర్ణయించింది.

ట్రస్టు ప్రతినిధి శ్రీ వివాసన్ మాట్లాడుతూ కాలేజీ ప్రారంభానికి రు 80 లక్షల వ్యయం అవుతుందని మొదటి రెండు సంవత్సరాలలోనే రు 20 లక్షలు కావలసి వుంటుందని చెప్పారు. కాలేజి నిర్వహణకు స్థానికంగా ఎన్నాలు చేసే అస్పత్రి మేనేజింగ్ కమిటీలో ట్రస్టు వుంటుందని తెలిపారు.

సమావేశంలో పాల్గొన్న వారిలో కలెక్టరు శ్రీ అర్జునరావు ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీమతి టి. వరలక్ష్మి వి ఆర్ కాలేజి కార్యదర్శి శ్రీ యం. ఎ. శేషారెడ్డి తదితరులున్నారు.

పౌర ప్రముఖులతో కార్యాచరిక కమిటీని ఎన్నాలు చేశారు కమిటీ కన్వీనర్‌గా ఎడిటర్ శ్రీ అల్లాడి వాసుదేవన్‌ను ఎన్నుకున్నారు.

దరిశి డి॥ముసి కోర్టులో

ఒ.ఎస్ నెం 340/76

వసుమర్తి వెంకటేశ్వర్లు — వాది

మేడూరు నాగిరెడ్డి — ప్రతివాది

మేడూరు రోశిరెడ్డి కుమారుడు నాగిరెడ్డి అనే వాదికి కాకిన్ రతానగరం. దరిశి తాలూకా యీ నెం దరుస దావా ఖర్చు వసూలు నిమిత్తం వాది పీ ముందస్తు దావా వేసినందుకు ప్రతివాదికి దావా నోటీసు నిమిత్తం 12 7-77 తేదీకి వాయిదా వేయబడ్డగాన అందు విషయమై పిలిచినా అక్షేపణలున్న యెడల వాయిదా రోజు నగల 11 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలెను లేనిచో ఏకపక్షముగా తీర్మానించబడును

సేగు బాలయ్య,

వాది అడ్వకేటు.

మునిసిపల్ ఆఫీసు, పాలకొల్లు

ఆర్ ఒ సి నెం 3001/77-ఇ1 తేదీ 2-7-1977

టెండరు నోటీసు

ఈ దిగువ సదుపరించిన పనులకై సీలువేయబడిన టెండర్లు ది 23-7-1977 వ తేదీ శనివారం సాయంత్రం గం 4-00 ల వరకు మున్సిపల్ కమిషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు వారిచేగాని వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరింపబడును. 25 వ తేదీ సాయంకాలము గం 4-15 వి.లకు టెండర్లు తెరువబడును.

ది 21-7-1977 వ తేదీ గురువారం సాయంత్రం గం 4-00 ల వరకు ప్రతి పని కి రు. 5.15 పైసలు చొప్పున మున్సిపల్ ట్రెజరీలో చెల్లించి టెండరు షెడ్యూలు మరియు పెండ్లు పత్రాలు మున్సిపల్ ఇంజనీరింగ్ వారి కార్యాలయము నుండి పొందవచ్చును.

పని నెం.	పని వివరము	అంచనా	దరావతు	గడువు
1	వార్డు నెం 1 వ వీధిలోని నెం ఎస్ 8/1, 14/4/1 నుండి ఎలక్ట్రికల్ పోలు వరకు సింగోడియన్ స్కూలుకు ఎదురుగా, గల రోడ్డు మెయిన్ టెయిన్ చేయుట	రు 10 000/.	500/-	నెలదినములు
2	వార్డు నెం 1 వ వీధి జంక్షన్ నుండి ఎలక్ట్రికల్ పోలు నెం ఎస్ 8 4/8 11 వరకుగల రోడ్డు పెప్పర్ పేవ్డు చేయుట.	11,400/.	570/-	"
3	మావుళ్లమ్మ పేట మెయిన్ రోడ్డుకు మావుళ్లమ్మగుడి వెనుక రోడ్డుకు మధ్యగల గ్రావెల్ రోడ్డు నందు మెయిన్ టెనెన్సు చేయుట	11 700/.	585/-	"
4	మున్సిపల్ పార్కులకు పిల్లల ఆటవస్తువులు సమకూర్చుట	15 000/	750/-	"
5.	Supply of Water tanker of 700 to 800 Gallons Capacity mounted on four wheeled trailor.	10 000/.	500/-	"

(సం.) డి. ఆర్. గోపాల్ పట్నాయక్

కమిషనర్ మరియు స్పెషల్ ఆఫీసరు.

టర్కీలో "రాజకీయ భూకంపాలు"

పెరిగింది కొనటితరపని ఆదాయం పెరిగింది కాబట్టి పార్లమెంటులో నిన్నటి తమకు పూర్తిగా మంచి అవకాశం వుండదని మితవాద పార్టీల సంకీర్ణ ఏర్పాటు అభిప్రాయపడింది అలాగే గత రెండు సంవత్సరాల కాలంలో పంటల సమృద్ధిగా వుండకపోవటం ఈ సంవత్సరం వంట చెబుతోంది ప్రయోజనం కారణంగా రైతులు తమకు సహకారాన్ని యివ్వకపోవచ్చు భయంతో ఎన్నికలు యివ్వడానికి తమకు లాభం కలగకపోవచ్చు గనుక యీ సంకీర్ణ అభిప్రాయపడి త్వరపడింది.

అప్పుడు ప్రతిపక్ష స్థానంలో వున్న ఆర్. పి పి కూడా ఏ మాత్రం కాలహరణం చేయకుండా ఎన్నికలరంగంలోనికి దూకింది హత్యలు యూనివర్సిటీలు కాలేజీలు స్తంభించిపోయిన పరిస్థితిలో ఏర్పడ్డ రాజకీయ అర్థిక సంక్షోభాన్ని పూర్తిగా తమ మోగించుకోవాలని కూడా యీ పార్టీ నిర్ణయించింది 4 కోటి మంది జనాభా 20 లక్షల మంది నిరుద్యోగులున్నారని విదేశీ ఋణం 8000 కోట్ల డాలర్లకు పెరిగిందనీ, జనుపనుండి తెచ్చుకొన్న 140 కోట్ల డాలర్ల అప్పు పరిస్థితిగానే అధికారికనిష్పత్తి రేటుగానీ, తలసరి ఆదాయంకానీ పెరిగిందనీ ఆర్ పి పి, లెక్కలతో బయటకువచ్చి మితవాద సంకీర్ణ 'గొప్పతనం' ఒక్కటి చెబుతో కొట్టేసింది

అప్పటి మితవాదపార్టీ ప్రధాని డెమిరెల్ యింకా బయటా వున్న దోపిడీదారులతో మిలాఖత్ అవుతున్నాడని అనేక విదేశాల సమస్యలపై పరిష్కారం విధానాన్ని అనుసరించలేక పోతున్నాడనీ ఆర్ పి పి విమర్శించింది డెమిరెల్ మాత్రం తక్కువతినేవాడు కాదు అయన బూర్జువా జాతీయ వాదాన్ని కమ్యూనిస్టు వ్యతిరేకతను ప్రతిబింబించే మాటాడు వివాదాలను చేపట్టాడు అసలు ఆర్. పి. పి అధికారంలోనికి రావడమంటే "కమ్యూనిజానికి తలుపులు తెరవడమేనని" ప్రచారం చేశాడు "మన దేశాన్ని అలా వదలండి కమ్యూనిజం యావత్ప్రపంచానికే ప్రమాదకరం' అన్నారు కమ్యూనిస్టుద్వేషి పెట్టుబడిదారీ దేశాల పక్షాలలోనికి టర్కీని యింకా నెట్టాలనేవాడే పోషిస్తూ ఇంటర్వెన్షనర్‌లు చేయడానికిరిస్తాయిచిన అంపి పి. టర్కీలో కమ్యూనిజాన్ని స్థాపించడానికి ప్రయత్నిస్తున్నారని గూడ అయన అన్నాడు.

ప్రతీఘాత శక్తులకు అరాచక "మావోయిస్టుల" ఊడిగం

ఈసారి టర్కీ ఎన్నికప్రచారంలో మొత్తం 77 మంది చనిపోయారు సయాపాసిస్టుల వల్ల, ఉగ్రవాద దుండగుల వాదనవల్ల జరిగిన యీ పోర్వణాల్లో 700 మంది గాయపడ్డారు. ఇస్తాంబుల్‌లోని టక్సీంస్కేర్‌లో విద్య కార్మికసంఘాలు శాంతి సంఘం మహిళా యువజనసంఘాలు ఐతర్ప్రగతిశీల సంస్థలు మే 15 ప్రదర్శనపై మావోయిస్టు ముఠాలు చేసిన విద్యార్థుల కాల్పులు జరిపి అనేక మందిని పొట్టన పెట్టుకున్నారు వామపక్షపార్టీలను ఆర్. పి పి. పి అధ్యక్షుడు పాడ్జుచేయడానికి ప్రతీఘాత శక్తులు వల్లిన పన్నాగమే యీ హత్యాకాండ అని మావోయిస్టులు మిదవాదులు చేతుల్లో పావులైపోయారని అనేక ప్రజాతంత్ర పత్రికలు వ్రాశాయి. ఏమైనా మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికలు టర్కీ ప్రజల ఆర్థిక దోపిడీని అభ్యుదయ భావాల వ్యాప్తిని వామపక్ష శక్తుల ఐక్యతను టర్కీకి పెరుగుతున్నవి భావనను ప్రతిబింబించాయి దేశం నేడెదుర్కొంటున్న సంక్లిష్ట పరిస్థితులకు సమాధానం ఎలావుండాలో చూడాల్సివుంది ఏమైనా భూకంపాలలోనే గాక టర్కీకు భూకంపాలకుకూడా అలవాటు పడిన టర్కీ ప్రజల భవిష్యత్తు అదే ప్రగతిశీల ప్రజాతంత్ర శక్తుల చేతుల్లో "మంచిగానే" ఉండగలదు.

— సారథి

మారుమన్నప్రపంచం

సీటోకు "శాశ్వత సమాధి"

కమ్యూనిజం విస్తరించకుండా అడ్డుకోవాలనే దురుద్దేశంతో. ఆగ్నేయాసియా దేశాలను విభజించి పాలించాలన్న దుష్టబుద్ధితో అమెరికా మాజీ విదేశాంగమంత్రి కిసింజర్ డల్లెస్ ప్రేరణతో సామ్రాజ్యవాద దేశాలు నిర్మించిన ఆగ్నేయాసియా సైనిక కూటమికి జూన్ 30వ శాశ్వత సమాధి జరిగింది. ఒక వేళ దలెస్ 'ప్రేతాత్మ' సీటో అవసాన దశనుచూస్తే మరొకసారి చురజించి వుండేదేమో! థాయ్‌లాండ్ రాజధాని బాంకాక్‌లో జూన్ 30వ సీటో పతాకం పట్టివేయబడింది అక్కడవున్న కార్యాలయాన్నికూడా శాశ్వతంగా మూసివేశారు ఇది ప్రపంచ విముక్తి ఉద్యమాలకు విజయం సోవియట్ తదితర సోషలిస్టు దేశాల నిర్మాణాత్మక శక్తికి తిరుగులేని ఉదాహరణ. 23 సంవత్సరాల క్రితం 1954లో సీటో ఏర్పడింది ఇందులో ఆసియా దేశాలైన ఫిలిప్పీన్స్, థాయిలాండ్ పాకిస్తాన్, నిజమైన సామ్రాజ్యవాద దేశాలు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, వాటి తొత్తు దేశాలు ఆస్ట్రేలియా న్యూజిలాండ్ లున్నాయి ఇందోచీన లోని విముక్తి ఉద్యమాలను వెనుక్కి కొట్టేందుకు, తమ దురాక్రమణను శాశ్వతం చేసుకొనేందుకు వీటన్నిటి కూటమి ఆగ్నేయాసియా ప్రజలు ప్రతిపాదించారు అందుకు సతీవనం కేతంగా బ్యాన్ వీర నియత్నాం, కాంబోడియా, లావోసులు పరిణంగా పాకిస్తాన్, ఫ్రాన్స్ దేశాలు మొదలగా సీటో నుండి బయటపడినాయి 1975 సెప్టెంబరులో న్యూయార్క్‌లో జరిగిన సీటో మంత్రుల స్థాయి సమావేశంలో యీ కూటమికి చరమ గీతం పాడాలని నిర్ణయించారు.

సీటో నిష్క్రమించిన యీ పందికాలంలో వచ్చిన ఆగ్నేయాసియాదేశాల అసోసియేషన్ (ఎ. యస్ ఇ ఎ. యస్) కు కొత్తపైన సైనిక కూటమిగా రూపొందించిన యీ సైనిక కూటమిని ఆగ్నేయాసియా ప్రజలు ప్రతిపటించారు అందుకు సతీవనం కేతంగా బ్యాన్ వీర నియత్నాం, కాంబోడియా, లావోసులు పరిణంగా పాకిస్తాన్, ఫ్రాన్స్ దేశాలు మొదలగా సీటో నుండి బయటపడినాయి 1975 సెప్టెంబరులో న్యూయార్క్‌లో జరిగిన సీటో మంత్రుల స్థాయి సమావేశంలో యీ కూటమికి చరమ గీతం పాడాలని నిర్ణయించారు.

సీటో నిష్క్రమించిన యీ పందికాలంలో వచ్చిన ఆగ్నేయాసియాదేశాల అసోసియేషన్ (ఎ. యస్ ఇ ఎ. యస్) కు కొత్తపైన సైనిక కూటమిగా రూపొందించాలని సామ్రాజ్యవాద దేశాలు ప్రయత్నం చేస్తున్నాయి అందులో భాగమే ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ అమెరికా రక్షణ ఒప్పందం అంజాన్. ఆస్ట్రేలియా న్యూజిలాండ్ బ్రిటన్ రక్షణ ఒప్పందం అంజాక్ లు. ఏమైనా ఆగ్నేయాసియా ప్రజల ముందు ఎంతటి సామ్రాజ్యవాదులైనా వారి ఎన్నలుడక వస్తేనే యీనాటి చరిత్ర పాఠాంశం.

తూర్పుగోదావరి జిల్లాలో చేనేత కార్మికుల ప్రత్యక్ష కార్యాచరణకు విస్తృత సన్నాహాలు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ జులై 6

చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభ పరిణామాలకై రాష్ట్ర చేనేత సంఘం యిచ్చిన పిలుపు ననుసరించి ఈ నెల 15 న రిలే నిరాహార దీక్షలు జరిపేందుకు వివిధ ప్రాంతాలలో సన్నాహాలు చేస్తున్నారు.

ఈ సందర్భంగా పెద్దాపురం, పందలపాక, అదివారపు పేటలలో చేనేత కార్మికుల సభలు జరిగాయి.

పెద్దాపురంలో

ఈనెల 15న పెద్దాపురంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించాలని గత నెల 30వ యిక్కడ దేవాంగ సేవా సంఘం భవనంలో శ్రీ గుత్తి మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగిన చేనేత కార్యకర్తల సమావేశం నిర్ణయించింది.

ఈ సమావేశానికి దాదాపు 50 మంది హాజరయ్యారు. సమావేశంలో రాష్ట్ర చేనేత నాయకులు శ్రీ పుత్సాల సత్యనారాయణ, శ్రీ వడాల రామారావు ప్రస్తుతం చేనేతవరి శ్రమ ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని వివరించారు.

అనంతరం శ్రీయుతులు బళ్ళ అప్పారావు, నక్కిన పండాన్నరి, బొమ్మన పంద్రావు, పి. అప్పారావులు మాట్లాడుతూ తమ కోర్కెల సాధనకు నిరాహారదీక్ష చేసేందుకు సంసిద్ధం కావలసిందిగా చేనేత కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా విరాళాలకై విజ్ఞప్తి చేసిన అనంతరం రు. 50 వసూలయ్యాయి శ్రీ నక్కిన పంచాక్షరి రు. 25 విరాళం యిచ్చారు.

కమిషన్ కమిటీ చేసిన సిఫారసు ప్రకారం ప్రభుత్వం హోల్‌డాయిస్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ద్వారా, నేత సొసైటీ ద్వారా నూలు సరఫరా చేయాలని, అత్యవసర పరిస్థితికి ముందున్న ధరకు నూలు సరఫరా చేయాలని, రంగులు, రసాయనాల ధరలుకూడా అన్నటి ధరకు సరఫరా చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

పందలపాకలో

ఈ నెల 15 నుండి రిలే నిరాహారదీక్షలు జరిపే సన్నాహాల సందర్భంగా తూర్పు గోదావరిజిల్లా, రామచంద్రపురం తాలూకా, పందలపాక గ్రామచేనేత కార్మికుల సభ ఈ నెల 2 న శ్రీ పిచ్చిక సత్తిరాజు అధ్యక్షతన జరిగింది.

సభా ప్రారంభంలో జిల్లా చేనేత సంఘ కార్యవర్గ సభ్యుడు శ్రీ పిచ్చిక సూర్యారావు రాష్ట్ర చేనేత సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ అల్లంకి తాతాదాస్యలు చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న క్లిష్టసంక్షోభాన్ని వివరిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా ఈ రిలే నిరాహారదీక్షలు జరపటం అవివార్యమైందని, ఈ ఉద్యమాన్ని జయప్రదం చేయడానికి, కోర్కెల సాధనకు సమైక్య పోరాటం జరపవలసిందిగా చేనేత కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

అనంతరం. పందలపాక నుండి రిలే నిరాహారదీక్షలలో పాల్గొనే చేనేత కార్మికులు నాలుగు దళాలుగా ఏర్పడి యీ ఉద్యమంలో పనికృతం కావడానికి నిర్ణయించుకున్నారు.

సొసైటీలవద్ద పెరిగిన వస్త్ర విల్వలను అడ్‌కో ద్వారా ప్రాసెస్ చేయించాలని విడికి ఎగుమతి రకాల బట్టల విల్వలను ప్రభుత్వం వెంటనే కొని, పునరుత్పత్తి అవకాశాలు కల్పించాలని, ముడి సరుకుల ధరలలో ప్రమేయం లేకుండా కంట్రోలు చేసేత వస్త్రానికి కనీస వేతనాలను అమలు జరపడంతోబాటు, ఉత్పత్తి సంస్థలకు న్యాయమయిన లాభాన్నిత్వాలని కోరుతూ సమావేశం తీర్మానించింది.

అదివారపు పేటలో

ఈ నెల 3వ అదివారపు పేటలో శ్రీ అల్లాడ సూర్యారావు అధ్యక్షతన చేనేత కార్మికుల సమావేశం జరిగింది

సమావేశంలో శ్రీ అల్లంకి తాతాదాస్యులు మాట్లాడుతూ జూలై 15 నుంచి తలపెట్టిన రిలే నిరాహారదీక్షల్లో పాల్గొనవలసిందిగా చేనేత కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

అనంతరం. అదివారపు పేట నుండి నాలుగు దళాలుగా రిలే నిరాహార దీక్షల్లో పాల్గొనాలని చేనేత కార్మికులు నిర్ణయించారు.

డిమాండ్ల సాధనకై దశలవారీ ఆందోళన

ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ నిర్ణయం

హైదరాబాద్ జులై 6

ప్రభుత్వ వీరోచితమైన ఉత్తరువులను ఉపసంహరించడంద్వారా వైద్య ఉద్యోగులకు ట్రేడ్ యూనియన్ హక్కులను పునరుద్ధరించాలని, ప్రభుత్వం అంగీకరించి అవసరమైనంతగా వున్న వీధ్రంది కీర్తి కారక సమస్యలను పరిష్కరించాలనీ డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శనలు జరపడంద్వారా దశలవారీ ఆందోళనను ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం నిర్ణయించింది.

ఇటీవల హైదరాబాదులో జరిగిన రెండు రోజుల కౌన్సిల్ సమావేశం పై మేరకు తీర్మానాన్ని ఆమోదించింది సమావేశానికి రాష్ట్ర యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ పి జీవరత్నం అధ్యక్షత వహించారు

దశలవారీ ఆందోళన కార్యక్రమంలో భాగంగా జులై 11 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఎదుట మూకుమ్మడి నిరాహార దీక్షలు జరపాలని, ఆగస్టు నెలలో సమ్మె కార్యాచరణను చేపట్టాలని తీర్మానంలో నిర్ణయించారు.

అంతకు ముందు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి రామచందర్ వివిధ కేంద్రాలలో యూనియన్ కార్యకలాపాలపై నివేదికను సమర్పించారు వైద్య సంస్థల పర్యేక్షణ సామర్థ్యాన్ని పెంచే నిమిత్తం యూనియన్ తీసుకున్న చర్యలను వివరించారు,

శ్రీయుతులు పి జీవరత్నం, ఎస్ పి. దయానంద్, పి ఈశ్వర్, వయ్యిడ్ యాకూబ్ గురుమూర్తి, శేషాచారి, అహమ్మద్ అలీ, ఆర్. బి. చెన్నయ్య, శివరామ కిష్టయ్యలు చర్చలలో పాల్గొన్నారు.

అంతకుముందు రాష్ట్రపతి పతకగ్రహీత అలీ అహమ్మద్, ఎ. కె గోపాలన్, టి. వి. థామస్, ఎ. వీరాస్వామి (ఎపి నాయకులు) హైదరాబాద్ తిరిగివెళ్లి చెందిన వైద్య సిబ్బంది నాయకుల మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తంచేస్తూ సమావేశం తీర్మానించింది.

యూనియన్ పిలుపు మేరకు ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా రాష్ట్ర వ్యాపితంగా గల వైద్య సిబ్బందికి కౌన్సిల్ పిలుపిచ్చింది. ఆందోళనను విజయవంతం చేయడంలో యితర ట్రేడ్ యూనియన్‌ల సహకారాన్ని తీసుకోవాలని కోరింది.

ప్రత్యక్ష కార్యాచరణకు వివిధశాఖల ఆమోదం

ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ కడప, కరీంనగర్, వరంగల్ గుంటూరు మంగళగిరి, నల్గొండ, నెల్లూరు, పంగారెడ్డి విశాఖపట్నం, ఖమ్మం నాగార్జున సాగర్, విజయవాడ ప్రాంతీయ జనరల్ బాడీ సమావేశాలు యిటీవల జరిగాయి. ఈ సమావేశాలలో యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి రామచందర్, శ్రీయుతులు ఎస్. పి. దయానంద్, పి జీవరత్నం అర్ బి. చెన్నయ్య, శేషారావు, శివరామకృష్ణయ్య, వెంకటాచారి, అహ్మద్ అలి, ప్రసంగించారు. రాష్ట్రంలోని యితర ప్రాంతాలలో కూడా జనరల్ బాడీ సమావేశాలు జరిగాయి. వైద్య శాఖలో గ్రేడ్ యూనియన్ వుండడాన్ని గుర్తించడానికి ప్రభుత్వం నిరాకరిస్తూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్‌ను సర్వీస్ అసోసియేషన్‌గా మార్చుకోవాలని వత్తిడి చేయడానికి వ్యతిరేకంగా ప్రత్యక్ష కార్యాచరణ కార్యక్రమాలను ప్రారంభించాలన్న రాష్ట్ర కౌన్సిల్ నిర్ణయాన్ని ఈ సమావేశాలు ఆమోదించాయి.

వైద్య విద్యార్థులు వల్ల వారి గ్రేడ్ యూనియన్ హక్కుల పట్ల ప్రభుత్వం కల్పించిన అపోహలను తొలగించడం పట్ల సమావేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి.

తమ కోర్కెలకు సంబంధించి ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని సమావేశాలు తీవ్రంగా ఖండించాయి.

ఫిలిం సెన్సార్‌కు నూతన మార్గదర్శక సూత్రాలు

లోక్‌సభలో సమాచారశాఖ మంత్రి శ్రీ అద్వానీ వెల్లడి

న్యూఢిల్లీ, జులై 6

ఫిల్మ్ సెన్సార్ సిబ్బంది సంబంధించి సవరించిన మార్గదర్శక సూత్రాలకు నూతన దృక్పథం కల్పించి త్వరలో రూపొందించాలని ప్రభుత్వం తలపెట్టిందని, అన్నదే చలనచిత్ర పరిశ్రమలో సంబంధమున్న వివిధ వ్యక్తులను సంప్రదిస్తుందని సమాచార ప్రసార శాఖమంత్రి శ్రీ యల్. కె. అద్వాని నేడు లోక్‌సభలో తెలిపారు.

ఈ అంశంపై వెనక కొన్ని ప్రశ్నలకు సమాధాన మిస్తూ. ఫిల్మ్ సెన్సార్ బోర్డు నిర్మాణంతో పాటు సెన్సార్ సిబ్బంది సంబంధించిన మొత్తం వైఖరిని పునః పరిశీలించడం జరుగుతున్నదని ఆయన తెలిపారు.

సభ్యత, సంస్కారం, నైతిక విలువలను దెబ్బతీసే భాగాలను తీసివేయడం ఫిల్మ్ సెన్సార్ బోర్డు ప్రధాన బాధ్యత అని, వీటికి సంబంధించిన నిబంధనలను ఉల్లంఘించకుండా చూడటానికి ప్రభుత్వం కృషిచేస్తుందని ఆయన తెలిపారు.

అయితే, ఎవైనా అంశాలు విధించేప్పుడు రాజ్యాంగంలో 19 వ నిబంధనలోని రెండవ భాగం పరిధి లోపలే ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు.

సమాజాభివృద్ధికి చలనచిత్ర ప్రచారాన్ని పెంపొందించడం తోడ్పడేలా చూసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

మార్గదర్శక సూత్రాలు రూపొందించడంలో పోస్టు కమిటీ సిఫార్సులను కూడా పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

చలన చిత్రాలలో ముద్దులు అన్న సమస్యపై కమిటీ అభిప్రాయం గురించి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ కమిటీకొన్ని సిఫార్సులు చేసిందని, అయితే ఈ ఒక్క అంశం హద్దులో పరిశీలనీయమైందని ఆయన తెలిపారు.

శ్రీ విజయకుమార్ మల్హోత్రా ప్రశ్నకు సమాధానమిస్తూ, హింసాత్మకతకు సంబంధించినంతవరకు వాటిని ఎప్పటికప్పుడు నిముషాలు కన్నా ఎక్కువగా ప్రదర్శించకుండా చూచేందుకు అత్యవసర పరిస్థితిలో ప్రయత్నా

రెండేళ్ళలో పసిపిల్లల వ్యాధినిరోధక టీకాల కార్యక్రమం పూర్తి

శాసనసభలో మంత్రి శ్రీ రాజమల్లు వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు జులై 6

రాష్ట్రంలోని మొత్తం 60 లక్షల మంది పసిపిల్లలకు "వ్యాధి నిరోధక" టీకాలు, ఇంజెక్షన్లు, యిచ్చే కార్యక్రమం రెండేండ్లలో పూర్తి అవుతుందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు శాసన సభలో ప్రకటించారు.

వార్షిక బడ్జెట్‌లో కేటాయించిన రు. 72,16,08,800 లు కేటాయించాలని కోరుతూ ప్రవేశపెట్టిన పద్దుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆయన పై వివరాలు అన్నారు.

ఇప్పటికే 20 లక్షల మంది పసిపిల్లలకు ఈ వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం పూర్తి అయింది. ఈ ఏడాది 20 లక్షలు, వచ్చే ఏడు మిగిలిన 20 లక్షల మందికి ఈ టీకాలు యివ్వడమైనది.

10 సంవత్సరాల తర్వాత అస్పత్రుల వద్దకు "రోగి"రావడం తగ్గుతుందని ఆయన తెలిపారు.

గ్రామీణ ప్రజల అవసరాలు ప్రభుత్వ గుర్తించిందని, వారికి పూర్తి వైద్య సదుపాయాలు సమకూర్చాలనేదే ప్రభుత్వ ఆశయమని ఆయన తెలిపారు.

ఈ ఏడాది రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలన్నింటిలోను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పాలని పూర్తి అయిందని ఆయన తెలిపారు.

రాష్ట్రంలోని 196 తాలూకా ఆస్పత్రులలో సుమారు 40 మాత్రమే 40 పడకలకలిగి వున్నాయని, మిగతా అన్నింటినీ ఈ స్థాయికి చేర్చాలంటే సంవత్సరానికి రు. 3.5 కోట్లు కేటాయించితే 5 సంవత్సరాలు సరిపడుతుందని అన్నారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ ఏడాది రెండు కోట్లు మాత్రమే కేటాయించామని అందరూ మన వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యత యిస్తామని ఆయన తెలిపారు.

అదే విధంగా అన్ని జిల్లా ఆస్పత్రులకు "కనీస ప్రత్యేకతలు" పరిచితో పాటు 300 పడకలతో ప్రజల అవసరాలకు సరిపోను అభివృద్ధిపరచే కార్యక్రమం రాష్ట్రములో 5, 6 సంవత్సరాలలో పూర్తి చేస్తామన్నారు.

శ్రీ సి. వి. కె రావు (ఇండి) శ్రీ షయ్యద్ హుస్సేన్ (జనతా) అస్పత్రి వరకు మీరు పదవిలో వుంటారా?

ముఖ్యమంత్రి: మేము కాకపోతే మరొకరుంటారు. మనుషులు మారినా ప్రభుత్వం వుంటుందికదా అన్నారు.

రాజమల్లు: వుంటామండీ, తప్పకుండా వుంటాము, కాని మీరు మాత్రం అక్కడే (ప్రతిపక్షం వైపు చూపిస్తూ) వుంటారన్నారు.

మంత్రి తన సమాధానాన్ని కొనసాగిస్తూ యునాని, ఆయుర్వేద, హోమియోపతి ప్రభుత్వం సాధ్యమైనంతవరకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నదన్నారు.

రాయలసీమలో ఒక హోమియో కాలేజీని నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించిందని హోమియోహౌస్ సర్జన్‌లకు, వైద్య సిబ్బందికి వేతనాలను ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. శ్రీ హన్మాసింగ్ (కమ్యూ; అస్వస్థ) ఉన్మాదంలో 2 వేల మంది జూనియర్ డాక్టర్ల సమ్మె విషయం ప్రస్తావించారు.

[illegible] లేదు అని అన్నారు. ముఖ్యమంత్రి జోక్యం చేసుకుంటూ, [illegible] ఆపరేషన్ చేసేవారు [illegible] ప్రదేశం కలిగితే పట్టుగుండి అంటూ [illegible] చేయడం [illegible] వారిపై మీ కంటే [illegible] పాసనభూతి మాటలంటి ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ వైయిపెండ్ సమస్య తప్పించి మిగిలిన వాటితో పెక్కింటిని వాటితో తప్పించి అమోదించామన్నారు.

మంత్రి సమాధానం అనంతరం ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన కొత్త తీర్మానాలను తిరస్కరించి మూజువాణి ఓటుతో పద్దులను సభ ఆమోదించింది.

డాక్టర్ల వలస

బొంబాయి, జులై 6

ప్రతి సంవత్సరం దేశంలో డాక్టర్లుగా తయారయ్యే వారిలో దాదాపు 10 శాతం మంది అంటే కనీసం వెయ్యి మంది విదేశాలకు వలస వెళుతున్నారు.

ఆరోగ్య సర్వీసుల ప్రణాళికకు సంబంధించిన కొన్ని అంశాలపై ఇక్కడ జనోక్తి అస్పత్రి ఆధ్వర్యాన జరుగుతున్న గోష్ఠిని ప్రారంభిస్తూ ప్రవంద ఆరోగ్య సంస్థ ప్రాంతీయ డైరెక్టర్ వి. టి. హెచ్. గుణరత్నే తెలియ చేశారు.

1971-72 లో ఆసియా నుండి 9900 మంది డాక్టర్లు అమెరికాకు తరలి వెళ్ళారు. ఇందువల్ల ఆసియా దేశాలు 199 కోట్ల డాలర్లను నష్టపోయాయి. భారత దేశం 57 కోట్ల డాలర్లను నష్టపోయింది. అమెరికా రు. 35.3 కోట్ల డాలర్ల మేరకు లాభపడింది.

వైద్య విద్య వ్యయం భారీగా కంటే అమెరికాలో అనేక రెట్లు ఎక్కువ అని ఆయన చెప్పారు.

పోర్టిపోలియోల మార్పు

న్యూఢిల్లి, జులై 6

ఇద్దరు కేంద్ర మంత్రుల పోర్టిపోలియోలు మార్పు చేయబడ్డాయి.

కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ ఫౌజాన్ దిన్ పరిశ్రమలశాఖను, పరిశ్రమల మంత్రి శ్రీ బ్రిజ్ లాల్‌వర్మ కమ్యూనికేషన్లశాఖను స్వీకరిస్తారు.

శ్రీ గోపాల కృష్ణన్ ఎన్నిక

తిరువనంతపురం, జులై 6

కేరళ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా కమ్యూనిస్టుపార్టీకి చెందిన శ్రీ పి. కె. గోపాలకృష్ణన్ ఎన్నికయ్యారు.

అధికార పక్షసంఘటన అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీ గోపాలకృష్ణన్‌కు 103 ఓట్లు రాగా ప్రతిపక్షాల తరపున పోటీ చేసిన శ్రీ పి. కె. అబ్దుల్ ఖాదర్ 25 ఓట్లు వచ్చాయి.

141 మంది సభ్యులు గల రాష్ట్ర శాసన సభలో స్పీకర్. ఇద్దరు అభ్యర్థులు ఓటు చేయలేదు. 10 మంది సభ్యులు గైర్హాజరయ్యారు.

విజయవాడలో ఎక్స్‌ప్రెస్ గ్రూపు పత్రికా ఉద్యోగుల విజయోత్సవాలు

విజయవాడ, జులై 6

కార్మికుల భృతి సమస్య పరిష్కరించబడినట్లు వార్త తెలియగానే విజయవాడలోని "ఆంధ్రప్రభ" "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" ఉద్యోగులు నేటి సాయంత్రం విజయోత్సవ ప్రదర్శన జరిపారు.

ప్రదర్శన "ఆంధ్రప్రభ" కార్యాలయం వెలుపలి గేటు వద్దకు చేరిన అనంతరం సభ జరిగింది.

ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు కృష్ణాజిల్లాశాఖ కార్యదర్శి శ్రీ టి. వి. వీరప్ప, యు. యస్ దజ్జు జె జాతీయసమితి సభ్యులు శ్రీ టి నళినీకాంత్ జర్నలిస్టుల నాయకులు శ్రీ వి రాజశేఖరన్, రెంటాల గోపాలకృష్ణ వి. పుల్లయ్య, వాన్—జర్నలిస్టుల నాయకులు శ్రీ పి. సాంబశివరావు, శ్రీ ఎన్ నరసింహారెడ్డి శ్రీ సి. హెచ్. శివాసుకృష్ణ, సభలో వక్తలుగా పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ కార్యదర్శి ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. కేంద్ర కార్మిక మంత్రి శ్రీ రవీంద్రవర్మకు సభ కృతజ్ఞతలు తెలిపింది.

శ్రీ దాయన అప్పారావు నాయకత్వాన వున్న ఆంధ్రప్రభ గ్రూప్ ఎంప్లాయీస్ యూనియన్ అనుసరించిన కార్మిక వ్యతిరేక, అమానుష వైఖరిని సభ తీవ్రంగా ఖండించింది, ఉద్యోగులు 11 రోజులుగా జరుపుతున్న సమ్మెను విరమించే రేపటి నుండి పనులకు వెళ్ళాలని విజ్ఞప్తి చేసారు.

శ్రీ జయప్రకాశ్ అభినందనకు శ్రీ అబ్దుల్లా కృతజ్ఞతలు

శ్రీనగర్, జులై 6

జమ్మూ కాశ్మీరు అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో నేషనల్ కాన్ఫరెన్స్ విజయం సాధించిన సందర్భంగా అభినందనలు తెలుపుతూ శ్రీ జయప్రకాశ్ నారాయణ పంపిన సందేశానికి శ్రీ షేక్ మహమ్మద్ అబ్దుల్లా పెద్ద గ్రాం ద్వారా కృతజ్ఞతలు తెలిపారు.

మాజీ ప్రధాన మంత్రి శ్రీమతి గాంధీ పెద్దగ్రాం ద్వారా శ్రీ షేక్ అబ్దుల్లాకు అభినందనలు తెలిపారు.

స్విస్ ప్రభుత్వానికి భారత ప్రభుత్వ లేఖ

న్యూఢిల్లి, జులై 6

పంజాయోంధీ తన బ్యాంకు అకౌంటుకు 25 వేల ఫ్రాంకులు (రు. 89400లు) ను స్విస్ బ్యాంకు ద్వారా ఇబిలీ చేసిందీ లేనికి తెలపవలసిందిగా కోరుతూ భారత ప్రభుత్వం స్విట్జర్లాండ్ ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాసినట్లు తెలుస్తున్నది.

ఇందుకు సంబంధించి సాధ్యమైనంత త్వరలో సమాధానాన్ని తెలుపవలసిందిగా భారత ప్రభుత్వం స్విట్జర్లాండ్ ప్రభుత్వాన్ని కోరినట్లు తెలుస్తున్నది.

మంగళగిరిలో 2 వేలమంది చేనేత కార్మికుల ప్రదర్శన

మజూరీ తగ్గింపుకు విరసనగా

(విశాలాంధ్ర విలేకరి)

మంగళగిరి, జులై 6

మంగళగిరిలో చేనేత కార్మికుల మజూరీలో విచ్చలవిడి రు. 5 తగ్గించినందుకు నిరసనగా నేడు రెండు వేల మంది కార్మికులు ప్రదర్శన జరిపారు.

ప్రదర్శనకు 5 చేనేత సంఘాల బహుళార్థసాధక కమిటీ నాయకత్వం వహించింది.

తగ్గించిన మజూరీని వెంటనే పెంపు చేయాలని, కార్మికుల బహుళ వర్తిత్వాలని జులై 15 నుండి జరిగే రిలే నిరాహారదీక్షలు జయప్రదం చేయాలని పదర్శనలో నినాదాలు పెళ్ళుబికేలా నినాదాలిచ్చారు.

ప్రదర్శన అనంతరం మిద్దెపై జరిగిన బహిరంగ సభకు శ్రీ చిట్టోలు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.

సభలో చేనేత కార్మిక సమాఖ్య కార్యదర్శి శ్రీ చిమ్మన నాగభూషణం, కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ సింగిరెడ్డి [illegible] సంఘీభావం తెలిపారు.

శ్రీ చావడితో ప్రధాని చర్చలు

రాష్ట్రపతి అభ్యర్థిత్వంపై

న్యూఢిల్లి, జులై 6

రాష్ట్రపతి అభ్యర్థిత్వంపై ఎదురవుతున్న వాదించే ఉద్దేశంతో ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు కాంగ్రెస్ నాయకుడు శ్రీ జగ్జీవన్ రామ్‌తో చర్చించారు.

బాబూ జగజీవన్‌రామ్ సమాధానమివ్వడానికి రెండు రోజుల సమయం అవసరమని తాను షరతు పెట్టినట్లు ప్రత్యేకించి సంప్రదించినవి శ్రీ దేవీలాల్ విలేకరులకు చెప్పారు.

శ్రీమతి ఇందిరాగాంధీ అరెస్టుకు రంగం సిద్ధమయినప్పుడు రంగంలో యున్నట్లు శ్రీ నీలం సంజీవరెడ్డి శ్రీ కె యస్. హెగ్డే పుకార్లు పుట్టించారు.

శ్రీ దేశాయ్ నేడు శ్రీ జగ్జీవన్ రామ్‌ను కలుసుకున్నారు.

ఈరోజు సాయంత్రం జనతాపార్టీ కార్యవర్గ సమావేశంలో శ్రీమతి లక్ష్మీకాంతమ్మ తీసుకున్న నిర్ణయాన్ని తిరస్కరించడానికి ప్రయత్నించారు. శ్రీ దేశాయ్ తీసుకున్నప్పుడు పార్టీలు జనతాపతనమైనందున ఈ విషయం ప్రస్తావించి ఎంత కూడదని అనేక కోరికలు జరిగినవి.

శ్రీమతి లక్ష్మీకాంతమ్మ 1969లో శ్రీ రెడ్డి అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించారు. శ్రీ రెడ్డి అన్నట్టే మాదిరిగానే యిప్పుడు నీలం శ్రీమతి లక్ష్మీకాంతమ్మ అన్నట్టు కాంగ్రెస్ యం. పి గా వున్నారు.

పబ్లిక్ స్కూళ్ళ రద్దు డిమాండ్ తిరస్కృతి

లోక్‌సభలో విద్యామంత్రి చెప్పిన

న్యూఢిల్లి, జులై 6

పబ్లిక్ స్కూళ్ళను రద్దుచేయాలన్న డిమాండ్ నేడు లోక్‌సభలో విద్యామంత్రి శ్రీ పి.వి. నరసింహారావు తిరస్కరించారు.

విద్యామంత్రిత్వశాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ నరసింహారావు పబ్లిక్ పాఠశాలలకు తమ నిర్ణయమును ఉపసంహరించుకునేందుకు ఆర్థిక స్థోమత గల తల్లి దండ్రులకు తగిన అవకాశం యివ్వాలి అని ఆయన అన్నారు.

అన్ని పాఠశాలల ప్రమాణాలను పెంపు చేసే స్థితిలో ప్రభుత్వం లేనందున అటువంటి పాఠశాల ప్రమాణాలను మనం ఎందుకు తగ్గించాలని ఆయన ప్రశ్నించినప్పుడు సభలో పలువురుసభ్యులు నిరసనను వ్యక్తం చేశారు.

మంత్రి సమాధానం అనంతరం సభ అన్నికోత తీర్మానాలను తిరస్కరించి పద్దులను ఆమోదించింది.

10+2+3 విద్యా వ్యవస్థను సమీక్షించేందుకు తాను తీసుకున్న చొరవను శ్రీ చందూర్ సమర్థించారు.

పాఠ్య గ్రంథాలపై ప్రభుత్వం నియంత్రణ లేదు అని ఆయన అన్నారు.

వైద్యసిబ్బందికి 'ట్రేడ్ యూనియన్ హక్కుల పునరుద్ధరణ'

శాసనసభలో శ్రీ పి. సన్యాసిరావు డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్ జులై 6

వైద్య సిబ్బందికి "కార్మిక హక్కులను" పునరుద్ధరించాలని నేటి శాసనసభలో సిమ్యూనిస్టు సభ్యులు శ్రీ పోతిన సన్యాసిరావు డిమాండ్ చేశారు.

వైద్యశాఖ పద్దులపై చర్చలో పాల్గొంటూ శ్రీ సన్యాసిరావు "అత్యవసర పరిస్థితి" అత్యవసర పరిస్థితి కాదు" మంత్రికి నచ్చి యూనియన్ గుర్తింపును రద్దు చేశారని వారికి న్యాయంగా వుండాల్సిన హక్కులను పునరుద్ధరించాలని ఆయన అన్నారు.

వారికి యివ్వాలనుకున్న "రిక్రూట్ మెంట్" ప్రభుత్వానికి దిస్కరిగా తయారై వచ్చుందని ఆయన వాపోయారు.

1969 నుండి వారు చేస్తున్న ఆందోళనలలో అనిశ్చితిగా వున్న కోర్కెల సాధనకు ప్రభుత్వం పూనుకోవాలని, నిర్మించిన తరగతి ఇండ్లలో పూడికం చేయబడకుండ నిలిపివేయాలని వారి క్వార్టర్లను మరమ్మత్తులు చేయించాలని, బకాయి జీతాలు చెల్లించాలని, ఆయన సమస్యలన్నీ కోరారు.

"బ్రిటిష్‌పాలన వైద్య రంగాలలో కొనసాగింపా"

రోజుకు 12 గంటలు వైద్యశాఖ సిబ్బంది పని చేస్తున్నారని బ్రిటిష్ పాలకులు పోయినా పరిస్థితి మారలేదని శ్రీ సన్యాసిరావు విమర్శించారు.

ప్రస్తుతంవున్న రెండు షిఫ్టులను మూడుగా మార్చడంవల్ల అదనంగా ఉద్యోగావకాశాలు ఏర్పడగలవన్నారు.

ఇంజక్షన్ నర్సు ప్రకారం రోజుకు 8 గంటలకు మించి పనిచేయకూడదని ప్రభుత్వం ఒక సర్క్యులర్ చేసినా, రెండో షిఫ్టు డాక్టర్లను, నర్సులను ఇరవై నిమిషాలు ఆలస్యంగా వస్తున్నారని ఆయన అన్నారు.

ఇప్పటికే ఆలస్యమైన కమిటీ రేపు తన సమావేశాలను ప్రారంభిస్తుందని ఈ కమిటీ సమావేశంలో ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రకటించిన్నారని చెప్పారు.

అలీఘర్ ముస్లిం యూనివర్సిటీ చట్టంలో మార్పులు

యూనివర్సిటీ పాలనా యంత్రాంగంలో ప్రజాతంత్ర దోరణిని పురస్కరించేందుకు అలీఘర్ ముస్లిం యూనివర్సిటీ చట్టంలో మార్పులు తేవాలన్న మైనారిటీ కమ్యూనిటీల వారి డిమాండ్లను శ్రీ చందూర్ సూత్రప్రాయంగా అంగీకరించారు.

కరువుతీర్చడానికి 29 లక్షలు

సర్కారియా కమిషన్‌ముందు సాక్ష్యం

మద్రాసు, జులై 6

వీర్నం ప్రాజెక్టు నిర్మాణపు కంట్రాక్టును పొందేందుకు డి. ఎం. కె. మాజీ ముఖ్యమంత్రి వీర్నం ప్రాజెక్టు కంట్రాక్టర్లకు 29 లక్షల లంచం యిచ్చారని ఒక సాక్షి నేడు యిక్కడ సర్కారియా కమిషన్ ముందు సాక్ష్యం యిచ్చారు.

ఈ ప్రాజెక్టు యింకా పూర్తి కావలసి వుంటే శ్రీ వీరప్పన్ మద్రాసు నగరానికి చేర్చేందుకు యీ ప్రాజెక్టు ఉద్దేశించబడింది.

ఈ డబ్బును శ్రీ కరుణానిధికి, 1970 మార్చి మొదలుకొని 1974 జనవరి వరకు ఎడు దఫాలుగా అయనకు ప్రత్యక్షంగా మరి అయనబంధువు శ్రీమతి పద్మన్ ద్వారా అందచేశారని శ్రీ కరుణానిధికి నేరుగా చెల్లించారని, మిగతాదాన్ని శ్రీ మదన్ ద్వారా అందచేశామని అయన అన్నారు.

ప్రొద్దుటూరులో హన్నమ్మ పాఠశాల ఉపాధ్యాయుల ధర్నా

ప్రొద్దుటూరు జులై 6

కడపజిల్లా ప్రొద్దుటూరులోని హన్నమ్మ యాజమాన్యానగల విజయ విద్యోదయ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తమ కనీసకోర్కెల సాధనకై గత నెల 30 న శాలూకాకేసు ఎదుట ధర్నా జరిపారు.

ఆ ఉపాధ్యాయులు తమ కోర్కెలను గురించి యాజమాన్యానికి, ప్రభుత్వానికి తెలిపినప్పటికీ ఫలితం లేనందున ధర్నా చేయవలసిన పరిస్థితి ఏర్పడింది.

ఈనెల 17 వ తేదీగా తమ కోర్కెలు పరిష్కరించనిచో పక్షంలో 18 నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరాహారదీక్షలు జరపాలని వారు నిర్ణయించారు.

ఈ ధర్నా కార్యక్రమాన్ని పట్టణంలోని ఉపాధ్యాయులు, ప్రజలు, రాజకీయ పక్షాలు అందరూ బలపరిచారు.

పట్టణ ప్రజా సేవ సంఘం, ప్రజా హక్కుల సంరక్షణ సంఘం, మోటారు కార్మికుల సంఘం, ఆంధ్రా కాటన్ మిల్లు వర్కర్ల సంఘం తమ పూర్తి మద్దతును ప్రకటించాయి.

విశాఖ మెడికల్ విద్యార్థుల సమ్మె

విశాఖపట్నం, జులై 6

ఆంధ్రా మెడికల్ కాలేజీ విద్యార్థులు నేటి నుండి నిరవధిక సమ్మెను ప్రారంభించారు.

జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు నేటి మధ్యాహ్నం నుండి నిరవధిక సమ్మెను ప్రారంభించాలని ఆంధ్రా మెడికల్ కాలేజీ స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. వి. శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలియచేశారు.

స్టయిపండ్‌ను పెంపు చేయాలని, పోస్టు గ్రాడ్యుయేట్ స్టాయిలో సీట్లలో కోత విధించకుండ ఉపసంహరించాలని తదితర డిమాండ్ల సాధనకు జూనియర్ డాక్టర్ల హౌస్ సర్జన్‌లు, పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ విద్యార్థులు నిరవధిక సమ్మె జరుపుతున్న విషయం పాఠకులకు తెలిసినదే.

హౌస్ సర్జన్‌లు పూర్తిగానూ, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులు దాదాపు పూర్తిగానూ సమ్మెకు గైరుహాజరయ్యారని, ఆస్పత్రి వివరాలలో ఎటువంటి మార్పు లేదని ఇక్కడి కింగ్‌కోఠి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వై. ఆర్. రెడ్డి చెప్పారు.

మామూలుగా సరాసరి రోజుకు 2 వేల మంది ఔట్ పేషెంట్లను డాక్టర్లు పరీక్షించే వారని, ప్రస్తుతం 1900 మందిని పరీక్షించడం జరుగుతుందని, గతంలో రోజుకు 65 మంది రోగులను ఆస్పత్రిలో చేర్చుకోవడం జరిగేదని, నిన్న 50 మందిని చేర్చుకోవడం జరిగిందని గతంలో నిర్వహించే ఆపరేషన్‌లలో 85 శాతాన్ని ఇప్పుడు డాక్టర్లు చేస్తున్నారని ఆయన చెప్పారు.

సీనియర్ డాక్టర్లు ఔట్ పేషంట్ వార్డులో ఇప్పుడు కొంచెం ఎక్కువసేపు వుండవలసి వస్తున్నదని ఆయన చెప్పారు.

నిరవధిక సమ్మెకు తర్వాలు వైద్య విద్యార్థుల నిర్ణయం

కర్నూలులో జూనియర్ డాక్టర్లు, పోస్టు గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థుల సమ్మె విషయంతంగా కొనసాగుతున్నది.

సమ్మె పరిణామం అస్పష్టతలో పడిపోయింది.

కర్నూలు వైద్య కళాశాల విద్యార్థులు దాదాపు మెజారిటీ మంది నేడు సమావేశమై నిరవధిక సమ్మెను ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నారు.

ఈ నిర్ణయం అనంతరం జూనియర్ డాక్టర్లు వైద్య విద్యార్థులు ప్రకటనగా వెళ్ళి కలెక్టరుకు మెమోరాండం సమర్పించారు.

7 వేల మీటర్ల పరుగు పందెం నూతన రికార్డు

కోబో జులై 6

రెండోజాతీయ రాకెట్ పోటీలలో 5 వేల మీటర్ల పరుగులో న్యూజిలాండ్‌కు చెందిన డిక్ క్విన్స్ 13 నిమిషాల 12.09 సెకండ్లలో నూతన ప్రపంచ రికార్డును స్థాపించాడు.

గత రికార్డు 13 నిమిషాల 13 సెకండు 1972 సెప్టెంబరులో బ్రస్సెల్సులో జరిగిన ఒలింపిక్స్ 5 వేల మీటర్ల సు 13 నిమిషాల 13 సెకండ్లలో పూర్తి చేశాడు.

అందరూ ఈ విషయాన్ని ప్రస్తావించారు.

తర్వాత మాట్లాడిన శ్రీ సయ్యద్ హుసేన్ ఈ శాఖలో జరిగిన బదిలీలలో పెక్కు అవకతవకలున్నాయన్నారు.

మంత్రి శ్రీ రాజమల్లు కొంత మంది డాక్టర్లు ఎదిలి దురుసుగా ప్రవర్తించి "కిన్నాయి రాంబో" అని అవమానించడంతో పాటు "పీడించడంకూడా చేస్తున్నారని అయన ఆరోపించారు.

శ్రీ కె వి వి సత్యనారాయణ (కాం) విశాఖ కె జి హెచ్ అనుమతితో నివేదిక అయిన ఉద్యోగు లందరిని బదిలీ చేసి అనుభవాన్ని అన్యాన్న స్థితికి ప్రభుత్వం తీసుకవచ్చిందని లోపించారు.

శ్రీ మోజే ప్రైవేట్ జిల్లా బేగ్ (కాం) మాట్లాడుతూ రాష్ట్రం "డ్రగ్ ఇండస్ట్రీ"ని నెలకొల్పాలన్నారు. ప్రతి నాలుగు పడకలకు ఒక నర్సును నియమించాలని చిత్తూరులో ఇండియన్ మెడిసిన్ కాలేజీ స్థాపించాలని కోరారు.

డా॥ వి కరదరావు (కాం) నిజామాబాద్ జిల్లాలో వీడీకార్మికులకు టి బి వ్యాధి పోకే ప్రమాదమున్నా స్వస్థ్యా ఒక కాలిబొరియను ఏర్పరచాలన్నారు.

హెడ్ వత్యనారాయణ (కాం) ఆయుర్వేద వైద్యాన్ని వృద్ధి "యాలన్నారు.

శ్రీమతి ఈ క్వ రీ దా యి (రిపబ్లికన్) తెలిపినట్లు మంది వైద్య సదుపాయం లభించడంలేదని, కనీసం తాలూకాకు ఒక ప్రసూతి గృహాన్ని ఏర్పరచాలని కోరారు.

డా. రిగయ్య (కాం) వైద్య సదుపాయం అభివృద్ధి పరచడానికి ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పరచాలన్నారు.

శ్రీ ఎ. శ్రీరాములు (జనతా) జంట నగరాలలో ని పెద్ద ఆసుపత్రులకు అదనపు భవనాల నిర్మాణానికి రు. 90 లక్షల హెచ్చిస్తూ, గ్రామీణ ప్రాంతాలకు వైద్య సదుపాయం విస్తరణకు విధుల కొరకు అవసరంగల ప్రభుత్వ భవనాల్ని వర్ణించారు.

ప్రాంతీయ వైద్యశాఖ డాక్టర్ల నియామకంలో జరుగుతున్న జాప్యానికి కారణ మేమిటని ప్రశ్నించారు.

నర్సులకు యూనిఫారమ్ ఇతర అలవెన్సులను పునర్వ్యవస్థీకరించాలని చెప్పారు.

బదిలీలకు నియామకాలకు పరిమితమైన డైరెక్టరేట్

వైద్యశాఖ డైరెక్టరేట్ కేవలం నియామకాలు, బదిలీలు వాటిని రద్దుచెయ్యడానికి మాత్రమే పరిమితమై వుందని వీటిలో జరుగుతున్న అక్రమాల నరికట్టేందుకు ఒక కమిటీ నియమించాలని ఉద్బోధ చేశారు.

రాజకీయ వత్తిడులకు లోనై "బదిలీలు" చేస్తున్నప్పుడు ఉద్యోగస్థాయి మంత్రికూడా అసహాయస్థితిలో వుంటున్నారని అన్నారు.

ఇండియన్ మెడిసిన్ రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్‌ను ఒకదాన్ని నెలకొల్పాలన్నారు.

డా॥ పాతిమున్నీసా బేగం (కాం) "రీజినల్ కాన్సర్ రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్‌ను గుంటూరులో నెలకొల్పాలన్నారు.

శ్రీ సలావుద్దీన్ ఒవైసీ [మజ్లిస్] కూడా ప్రసంగించారు.

శ్రీ డి. వెంకటేశం [జనతా] చర్చను ముగిస్తూ అనుసరణలను అదుపులోకి తెచ్చామన్నారు. గాంధీ జయంతి రోజు "ఓపెన్ హార్ట్ సర్జరీ" నిర్వహించిన వైద్యులను అభినందించారు. ప్రభుత్వ డాక్టర్ ప్రయివేటు ప్రాక్టీసు చెయ్యడంలో తప్పు లేదని వివరించారు.

జూనియర్ డాక్టర్ల సమ్మెపై ఆరోగ్యమంత్రి ప్రకటన అవాస్తవికం

గుంటూరు, జులై 6

ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్య వైద్యశాఖ మంత్రి శ్రీ రాజమల్లు శాసనసభలో రాష్ట్రంలో జూనియర్ డాక్టర్ల సమ్మెను అంటిస్తూ చేసిన ప్రకటనను జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ గుంటూరు విభాగం తీవ్రంగా విరసించుతూ ఈ క్రింది విధంగా ప్రకటించింది.

ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ రాజమల్లు ప్రకటనలో వాస్తవికమైనదని జూనియర్ డాక్టర్లపై ప్రజలకు కలిగిన అపోహ కలిగించేదిగా వున్నదని పేర్కొని హేతుబద్ధమయిన పరిష్కారమునకు జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ ఎల్లప్పుడూ సంసిద్ధమేనని, మంత్రి విరుద్ధమైన వైఖరిని విడనాడి ప్రజలకు ఇబ్బందులు కలుగుతుంటా సమ్మెను పరిష్కరించుటకు సంసిద్ధులవ్వాలని కోరింది.

పోస్టు గ్రాడ్యుయేట్లు డాక్టర్ల కారణ వాదనను ఖండించుటతో వారు సంపూర్ణమయిన డాక్టర్లనని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ వారిని డాక్టర్లుగా రిజిస్టర్ చేసుకొనకుండ రోగులకు చికిత్స చేయడం ఫార్మా అర్హతలు కలిగి వున్నారని పేర్కొన్నది.

ఇతర రాష్ట్రములలో కన్నా అధికంగా మన రాష్ట్రంలో జూనియర్ డాక్టర్లకు స్టైయిపండ్ ఇస్తున్నామన్న ఆరోగ్యశాఖ మంత్రి గారి వాదనను ఖండిస్తూ ఈ క్రింది వివరాలు అందరూ తెలియచేసినది.

	ఇంటర్న్ రూ.	పోస్టు గ్రాడ్యుయేట్ రూ.
1. ఢిల్లీ	550	650
2 పంజాబ్	550	650
3 చండీగఢ్	550	650
4. హర్యానా	500	600
5. ఉత్తర ప్రదేశ్	400	545
6. మధ్యప్రదేశ్	400	530
7. కర్నాటక	350	450
8 మహారాష్ట్ర	375	450

పేర్కొన్న పై వివరాలు చూస్తే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమిస్తున్న స్టైయిపండ్ ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న వాటికన్నా ఏ మాత్రం ఎక్కువకాదని కొన్ని రాష్ట్రాలకన్నా ఆంధ్రప్రదేశ్ అత్యంత అభివృద్ధికర రాష్ట్రమైనప్పటికీ జూనియర్ డాక్టర్లకిస్తున్న స్టైయిపండ్‌లు తక్కువేనని నిర్ధారించింది.

పోస్టు గ్రాడ్యుయేట్ల సీట్ల పెంపుదలను గురించి వస్తావించి ఐ యమ్ ఎస్ నిబంధనలు అనుసరించడము వాదన నిజంకాదని, బోధన అనుభవములో ప్రతి 50 పడకలకు ఒక పోస్టు గ్రాడ్యుయేట్ ఏర్పరచాలని నిర్దేశించినదని మన యూనివర్సిటీలో ఒక్కొక్కటి 60 పడకలున్నాయని అందువలన ఒక్కొక్క యూనిట్‌కున్న పోస్టు గ్రాడ్యుయేట్ సీట్లు ఇవ్వాలని తమ వాదన హేతుకమైనదేనని పేర్కొన్నది.

ఆరోగ్యశాఖమంత్రి శ్రీ రాజమల్లు వక్రకథనలోని అసత్యాలను ప్రజలు గమనించి తమ్యాయమైన కోర్కెలను పరిష్కరించుకొనుటకు జరుగుతున్న నిరవధిక సమ్మెను బలపరచాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రకటనపై అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ యస్. యస్. అర్. కె ప్రసాద్ కార్యదర్శి శ్రీ యస్. జగన్‌మోహన్‌రావు కన్వీనర్ శ్రీ యం. శ్రీనివాస్, కోశాధికారి శ్రీ వి. నాగేశ్వరరావు ప్రెస్ కార్యదర్శి శ్రీ యస్. సుబ్బారావు సంతకాలు చేశారు. [వి. వి.]

నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గాలకు అవసరమైతే సమ్మె విరమణ

జిల్లా హాస్టళ్ల వర్కర్స్ యూనియన్ ప్రకటించింది

నెల్లూరు, జులై 7

నెల్లూరు జిల్లా హాస్టళ్ల కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన అనంతరం జరిగిన సమావేశం ఇటీవల నెల్లూరు యూనియన్ ఆఫీసులో జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షులు శ్రీ వి. [illegible] గారు అధ్యక్షత వహించారు. నె

ఎన్నికలకు ప్రాధాన్యత

లక్కుడు జియావుల్ హక్ వెల్లడి

హైదరాబాద్, జులై 7
[illegible] ఎన్నికలకు అత్యధిక [illegible] పాకిస్తాన్ [illegible] జనరల్ జియావుల్ [illegible] క్వాధికారాన్ని తెలిపారు [illegible] ప్రభుత్వానికి అధికార [illegible] పంచుతున్నారు.
[illegible] సాగించిన పాలనలో ఎర్పడ్డ [illegible] సైనిక భద్రతాదళాలను [illegible] తొలగిస్తానని తెలిపారు. దాదాపు [illegible] సభ్యులుగల ఈ దళం [illegible] సంక్షోభాల్లో అత్యాచారాలు జరి[illegible] ఆరోపణ ఉన్నది.
[illegible] భద్రతాదళాల డైరెక్టర్ జనరల్ [illegible] మహమూద్‌తోపాటు యిద్దరు [illegible] అధికారులను అరెస్టుచేశారని [illegible] వార్తావర్తకులు తెలిపారు.
[illegible] న్యాయం అధికారాన్ని చేపట్టకుండా [illegible] పోలీసు అరెస్టయినంతలో మాజీ విదేశాంగ మంత్రి జుల్ఫికర్ అహ్మద్ లేరు.

అమెరికా పత్రికల అధికార్ల సానుభూతి

వాషింగ్టన్: జులై 7
పాకిస్తాన్ నూతన సైనిక ప్రభుత్వానికి వివరించేందుకు ఇక్కడి పాకిస్తాన్ రాయబారి సాహెబ్‌జాదా యాకూబ్‌ఖాన్ నిన్న అమెరికా విదేశాంగమంత్రి సైరస్ వాన్స్‌ను కలుసుకున్నారు.
పాక్‌లో నూతన ప్రభుత్వాన్ని గురించే సమస్య ఉత్పన్నం కాదని, సాధారణ రాజ్యాంగం పునరుద్ధరణకు కొనసాగుతున్నాయని విదేశాంగశాఖ ప్రతినిధి హోడింగ్ కార్టర్ చెప్పారు.
సాధారణంగా ప్రజాతంత్ర పాలనమే గాని, దాని పునరుద్ధరణనుగానీ అమెరికా హర్షిస్తుందన్నారు.
దేశంలో పరిస్థితి దిగజారిపోతున్నందున అధికారం స్వాధీనం చేసుకున్నామని, ఏమైనా అల్లరులో ఎన్నికలు జరిపిస్తామని నూతన నాయకత్వం హామీ యిచ్చిన దృష్ట్యా అమెరికా సానుభూతితో వ్యవహరిస్తున్నదని ఏ. ఏ. కథనం.
"ఒకవక్క ఆ దేశం తగలబడిపోతోందన్న విషయం మర్చిపోలేం" అని ఒక అమెరికా ఉన్నతాధికారి అన్నాడు.
పత్రికలుకూడా పైన్యం చర్యను [illegible] లేదు. జాగ్రత్తగా వ్యాఖ్యానిస్తున్నాయి.
అక్టోబరులో ఎన్నికలను వీడు జరుపుతారా? లేక అన్ని పైనిక ప్రభుత్వాలు మాదిరిగానే హామీని కాలదన్నుతారా? అన్న విషయం పరిశీలిస్తున్నారు.
[illegible] పాలన మందిడిన్న [illegible] పాలనలో పైనిక ప్రభుత్వాలు [illegible] కనిపిస్తోందని హ్యూయార్క్‌మండే సమాచార్ కథనం.
వాషింగ్టన్ అధికార వర్గాలేమి చెప్పకపోయినా వారిస్థితి జర్నల్‌మాత్రం పైనిక పరిపాలనవల్ల అమెరికాకు వ్యతిరేకపైన జరిగిన [illegible] స్పష్టం చేసింది. పాకిస్తాన్‌లో [illegible] వ్యతిరేకంగా [illegible] జుల్ఫికర్ భుట్టో ఆ మధ్య విమర్శించిన [illegible] విడిచిపెట్టడం [illegible] పాటు జరిగిన పౌర రాజకీయ [illegible] పాక్ సైన్యంలో పనిచేస్తున్నదని "క్రిస్టియన్ సైన్స్ మానిటర్"

వ్యవసాయానికి రు. 820 కోట్ల రుణం అవసరత

హైదరాబాదు, జులై 7
రాష్ట్రంలో వ్యవసాయ కార్యకలాపాలకు రు. 820 కోట్ల రుణం అవసరం వస్తుందని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ విస్తారణ చేసేట్లు నేడు శాసనసభలో సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు వెల్లడించారు.
సహకార శాఖ వార్షిక డిమాండ్‌పై సభ ఆమోదానికి ప్రతిపాదిస్తూ యీ విషయాన్ని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఏర్పాటు చేసిన పరిశీలన బృందం పై విషయాన్ని తెలియజేసిందని శ్రీ బత్తిన సుబ్బారావు అన్నారు.
అవసరమైన రు.820 కోట్లలో 40 శాతం అంటే 328 కోట్లు సంస్థాగత ఏజెన్సీల నుండి పంపిణీ గమనించి ఆరోపించారు దేవస్థానం వస్త్ర వ్యాపారానికి సహకార సంఘాలు రు. 125 కోట్లు, రాష్ట్ర బ్యాంకులు రు. 120 కోట్లు మిగిలిన రు. 83 కోట్లు అరవ పంచవర్ష ప్రణాళిక మొదటి మూడు సంవత్సరాలలో సమకూరేటట్లు చేయాలని కమిటీ ఆశించింది. (వి. వి.)

6 వ రోజు చేరుకొన్న సచివాలయ ఉద్యోగుల నిరాహార దీక్షలు

(విశాలాంధ్ర విలేకరి)
హైదరాబాదు, జులై 7
రాష్ట్ర సచివాలయంలో, డైరెక్టరేట్‌లలో పనిచేస్తున్న 3000 మంది శాశ్వత ఉద్యోగులు సర్వీసులను క్రమబద్ధం చేయాలని కోరుతూ రాష్ట్ర సెక్రటేరియట్ అసోసియేషన్: రాష్ట్ర యస్. టి. ఎ అసోసియేషన్ సంయుక్తంగా ప్రారంభించిన రిలే నిరాహార దీక్షలు నేడు 6 వ రోజులో ప్రవేశించాయి.
ఈ నిరాహార దీక్షలో 34 మంది పురుష ఉద్యోగులు, 13 మంది మహిళా ఉద్యోగినులు పాల్గొన్నారు.
శాసనమండలి సభ్యులు శ్రీ కె. యల్. మహేంద్ర నిన్న నిరాహారదీక్ష శిబిరాన్ని సందర్శించి ఉద్యోగుల సమస్యలపై ప్రసంగించారు. శాశ్వతేతర ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధం చేయాలన్న డిమాండ్ న్యాయమైనదనీ వారు అన్నారు. ఈ న్యాయమైన కోర్కెల సాధనకు తన పూర్తి సహకారం వుంటుందని ఆయన హామీ యిచ్చారు.

మహిళల ప్రయోజనాల రక్షణకు జాతీయ కమిటీ

లోక్‌సభలో పార్వతీకృష్ణన్ డిమాండ్

న్యూఢిల్లీ, జులై 7
మహిళల ప్రయోజనాల రక్షణకు ఇంత వరకు చేయుండిన వివిధ శాసనాల అమలును సమీక్షించేందుకు ఒక జాతీయ కమిటీని ఏర్పరచాలని కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి పార్వతీ కృష్ణన్ నిన్న లోక్‌సభలోడిమాండ్ చేశారు.
[illegible] సంవత్సరం అక్టోబరులో జరుగవలసిన కమిటీ సమావేశం జరగలేదు. ఈ కమిటీ అధ్యక్ష పదవిని స్వీకరించవలసిందిగా ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయిని వాణిజ్య మంత్రిత్వ శాఖ కోరింది. ఇందుకు ప్రధాని అంగీకరిస్తే కమిటీ తిరిగి సమావేశ మవుతుంది అని చెప్పాడు.
కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ అక్కిన్న కూడా పాల్గొన్నారు.

ఓటర్ల సంఖ్యలో తేడాల తొలగింపుకు డిమాండ్

లోక్‌సభలో అధికార, ప్రతిపక్ష సభ్యులచే

న్యూఢిల్లీ, జులై 5
ఓటర్ల సంఖ్య సర్వ పెద్దదేనా లేకుండా చూసేందుకు పార్లమెంటు, శాసనసభ నియోజక వర్గాల విభజనను సంబంధించిన ప్రస్తుత పద్ధతిని మార్పు చేయాలని నేడు లోక్‌సభలో అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యులు డిమాండ్ చేశారు.
ఓటర్ల చేర్పింపు కార్యక్రమాన్ని పటిష్ఠవంతం చేయాలని, అందుకే ఓటు వుండే జిల్లా చూపాలని సభ్యులు కోరారు.
ఈ సమస్యపై సభలో జరుగుతున్న చర్చ సమయంలో సభ్యులు అనేక సూచనలు చేశారు.
న్యాయశాఖ మంత్రి శ్రీ శాంతిభూషణ్ యీ అంశంలో యిమిడి వున్న రాజ్యాంగ విషయాలను వివరిస్తూ రాష్ట్రానికి రాష్ట్రానికి మధ్య సగటు ఓటర్ల సంఖ్యలో తేడా వుండక తప్పదన్నారు. ఈ విషయంగా ఒక రకమయిన సమానతను సాధించేందుకు ఓటర్ల చేర్పింపును సాధ్యమయినంతవరకు ఎత్తివేయగా చేయడమైనది శ్రీ శాంతిభూషణ్ అన్నాడు ఓటర్ల సంఖ్యలో తేడా 10 శాతం కన్నా ఎక్కువ వుండదని ఆయన చెప్పారు.
కొన్ని నియోజక వర్గాలు అతి పెద్దవిగా వున్నందున మొత్తం పిన్నీర్లన్నింటా ప్రచారం చేసేందుకు వీలుగా ఎన్నికల వ్యయం పరిమితిని మరింత పెంచాలని కొంత మంది సభ్యులు కోరారు. ఎన్నికల సంస్కరణలు చేసేటప్పుడు యీ విషయాన్ని పరిశీలించటం జరుగుతుందని శ్రీ శాంతిభూషణ్ అన్నారు.
డోనర్ ఓటింగ్‌ను నివారించేందుకు గుర్తింపు కార్డులను యివ్వాలని మరో సభ్యుడు సూచించారు.
ఇది మంచి సూచనేనని, అయితే భారత దేశం వంటి పేద దేశం యిలువంటి ఖరీదైన పథకాన్ని అమలుపరచలేదని శ్రీ శాంతిభూషణ్ పేర్కొన్నారు. దీనివల్ల ప్రజలపై మరింతగా భారం పెడగుతుందని చెప్పారు. దామాషా ప్రాతినిధ్యాన్ని కల్పించే విషయాన్ని ప్రభుత్వం ఆలోచించటంలేదని కూడ అయనన్నారు.

వివాహ వయోపరిమితిపై ఆంక్షలు

జనాభాను తగ్గించేందుకు వివాహ వయోపరిమితి నిర్ణయించే విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నదనీ దేశంలోకి సభలో ఆరోగ్య మంత్రి తెలుపు వ్రాతపూర్వకంగా తెలియజేశారు.

సూతన రైలు మార్గాల నిర్మాణంలో ప్రాధాన్యతలు

కొత్త రైల్వేలైన్ల నిర్మాణం, పాత లైన్ల మార్పులను సంబంధించి వాటిలో ఎవరికి, ఆర్థికంగా లాభసాటిగా వుంటుందనే దోరణిలో ప్రభుత్వం యికముందు ఆలోచించనున్నదని రైల్వేమంత్రి శ్రీ మధు దండవతే నేడు లోక్‌సభలో అన్నారు.
రాష్ట్రం యొక్క వెనుకబాటు, అభివృద్ధి చెందే ప్రాంతాల అవసరాలను పరిగణనలోకి తీసుకొని యీ విషయాన్ని నిర్ణయిస్తుందని అయనన్నారు. ఒక ప్రాంతం అభివృద్ధి చెంది, తగినరవాణా సౌకర్యాలులేక అభివృద్ధి నిలిచిపోయినట్లయితే రాబడి విషయాన్ని కూడా పరిశీలించడం జరుగుతుందన్నారు.

టి. టి. సి. కంపెనీల వ్యవహారం

ఇండియన్ టొబాకో లిమిటెడ్, వజీర్ సుల్తాన్ కంపెనీ లిమిటెడ్ యాజమాన్యం లేక నిర్వహణ క్రిందగల గోలుసుకంపెనీల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి పూర్వపు ప్రధాన మంత్రి ఎటువంటి ఆదేశాలు జారీ చేయలేదని నేడు లోక్‌సభలో ప్రశ్న పూర్వకంగా తెలియజేయ బడింది.
మార్క్సిస్టుపార్టీ సభ్యులు శ్రీ జ్యోతిర్మయిబసు ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీమతి ఇందిరాగాంధీ ఎటువంటి ఆదేశాలు జారీ చేయలేదని, అందువల్ల వాటిని అమలు తగలబెడటం ప్రశ్న వుండదని ప్రభుత్వం తెలిపింది.
శ్రీ జ్యోతిర్మయిబసు ఏడు కంపెనీల పేర్లను పేర్కొంటూ బ్రిటిష్ యాజమాన్యం క్రింద టి. టి. సి. యీ కంపెనీలను దొడ్డి దారి ద్వారా నిర్వహిస్తున్నదని తెలిపాడు. ఈ కంపెనీల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి అంతకుముందు అనే యిచ్చిన ఆదేశాలను పూర్వపు ప్రధాన మంత్రి మార్చు జేశారు అని శ్రీ జ్యోతిర్మయిబసు ప్రశ్నించారు.

రిక్రూట్‌మెంటుకు వయోపరిమితి పెంపు

హైదరాబాద్, జులై 7
రిక్రూట్‌మెంటుకు సంబంధించి 30నుండి 34 సంవత్సరాలకు పెంపుచేసిన వయో పరిమితి ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజ్ ద్వారా చేయ్యనున్నదే వారందరికి వర్తిస్తుందని కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య నేడు శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

ఇళ్ళ స్థలాలకై 3 వ రోజు నిరశన

హైదరాబాద్, జులై 6
గుడిసె నివాసులకు పట్టాలు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, హైదరాబాద్ సిటీ కమ్యూనిస్టులచేత నిర్వహిస్తున్న నిరాహార దీక్ష నేడు మూడవ రోజుకూ ప్రవేశించింది.
మూసారాంబాగ్‌కి పశ్చిమాన ప్రాంత కమిటీ సహాయ కార్యదర్శి శ్రీ సత్యాద్ యూసఫ్ నాయకత్వం వహించారు.
ఈ దీక్షలో వివిధ వార్డులకు చెందిన 34 మంది వున్నారు. అందులో 20 మంది (వి. వి.)

రాజన్ ఘటన కేరళ అసెంబ్లీలో ప్రస్తావన

తిరువనంతపురం, జులై 7
రాజన్ ఘటన, అత్యవసర పరిస్థితి కాలంలో జరిగిన ఇతర సంఘటనలు నేడు కేరళ శాసనసభలో ప్రముఖంగా చర్చకు వచ్చాయి.
రాజన్ హత్యకు, ఇతర చిత్రహింసలకు శ్రీ కరుణాకరన్, అప్పటిమెసెస్ మంత్రి వర్గంలోని ఇతరులు కారణమని మార్క్సిస్టు పార్టీకి చెందిన శ్రీ యం. వి. రాఘవన్ ఆరోపించారు.
ఈ ఆరోపణలను కాంగ్రెసుపార్టీకి చెందిన శ్రీ పి. ఆర్. కురూప్ ఖండించారు.
రాష్ట్రపతి బడ్జెట్‌పై నేడు ప్రారంభమయిన సాధారణ చర్చలో పాల్గొంటూ వారు పై విధంగా పేర్కొన్నారు.
ఇదిలా వుండగా రాజన్ కేసులో శ్రీ కరుణాకరన్‌ను అరెస్టు చేయాలని కోరుతూ పదిహేనులోపు ప్రధాన ద్వారం ముందు పికెటింగ్ చేస్తున్న ప్రతిపక్ష పార్టీలకు చెందిన విద్యార్థి, యువజనులను పోలీసులు తొలగించారు.
చర్చను శ్రీ రాఘవన్ ప్రారంభిస్తూ, శాసనసభలోనూ, హైకోర్టులోనూ అబద్ధాలు చెప్పిన శ్రీ కరుణాకరన్‌ను ఇంకా కాంగ్రెసు శాసనసభాపార్టీ నాయకునిగానే కొనసాగించం నిగ్గుచేజేసి అన్నారు.
శ్రీ కరుణాకరన్‌ను ప్రశ్నించినట్లయితే రాజన్ కేసులో అన్ని విషయాలు బయటపడి పుంతేవని, రాజన్ మృత దేహం కొరకు గాలించు కూడా అనవసరమని ఆయనన్నారు.

జనతా అభ్యర్థిక అన్నా డి. ఎం. కె. మద్దతు రాష్ట్రపతి ఎన్నికలలో

మద్రాసు, జులై 6
రాష్ట్రపతి ఎన్నిక సందర్భంగా జనతా పార్టీ అభ్యర్థిని అయిన రాకతి అన్నా డి. ఎం. కె. బలపరుస్తుందని అన్నా డి.ఎం.కె. వర్గాలు తెలిపాయి.
రాష్ట్రపతి ఎన్నికకు అభ్యర్థి నిలబడ్డ విషయంలో అన్నా డి. ఎం. కె.కు ఎలాంటి సూచనలు, కోర్కెలులేవని జనతా పార్టీ ఎంపికచేసిన అభ్యర్థి వి బలపరుస్తామని వారు పేర్కొన్నారు.

జనతాపార్టీ నుండి బహిష్కరణలు

న్యూఢిల్లీ, జులై 7
ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనతాపార్టీ అధికారయుతంగా ప్రకటించిన అభ్యర్థులకు పోటీగా నిలబడిన తెలుగుదేశం పార్టీ 6 సంవత్సరాలపాటు పార్టీ నుండి బహిష్కరింపబడ్డారు.
ఆ పార్టీ వర్కింగ్ కమిటీ ఢిల్లీలో నేడు రెండు గంటల పాటు సమావేశం జరిపిన అనంతరం ఈ నిర్ణయం తీసుకోబడింది. తెలుగుదేశం పార్టీకి ఎజెండ్లుగా నిలబడిన వారిని కూడా పార్టీనుండి బహిష్కరిస్తారు.
జనతాపార్టీ అధ్యక్షుడు లాంచన ప్రాయంగా పేర ఒకటవ తేదీన జరిగిన అనంతరం పశ్చిమ కార్యక్రమం ప్రారంభించబడి అమలు జరుగుతోంది. అందువలన తెలుగుదేశం పార్టీ సభ్యులు కాదు.
ఇక్కడ పార్టీ ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం ప్రకారం హర్యానాలో [illegible] 102 మంది, రాజస్థాన్‌లో 97 మంది మధ్యప్రదేశ్‌లో 91 మంది తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో పోటీ చేశారు.

నూతన విద్యా విధానాన్ని తిరగదోడే ధోరణి

—లోక్‌సభలో శ్రీ చంద్రప్పన్ విమర్శ

న్యూఢిల్లీ, జులై 7
నూతన విద్యా విధానానికి (10+2+3) వ్యతిరేకంగా కొనసాగించబడుతున్న ప్రచారంపట్ల కమ్యూనిస్టు సభ్యులు శ్రీ సి. కె. చంద్రప్పన్ నిన్న లోక్‌సభలో విద్యా పద్ధతిపై జరిగిన చర్చ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వివాదంలోకి మంత్రి తనకు కానుగు దీపందుకు వీలవుతుందని వ్యక్తం చేశారు.
తొలిసారి అభిప్రాయ సేకరణ పరికరంగా (10+2+3) నూతన విద్యా విధానం అమలులోకి వచ్చినదని, "అత్యవసర పరిస్థితి మితి మీరిన చర్యలతో" దీనికి సంబంధంలేదని శ్రీ చంద్రప్పన్ సభకు గుర్తు చేశారు. ఈ విధానాన్ని కొన్ని రాష్ట్రాలు అమలు పరిచాయి. మరికొన్ని రాష్ట్రాలు అమలు పరిచే క్రమంలో వున్నాయి. ఇట్టి పరిస్థితిలో ఈ విద్యావిధానాన్ని పూర్తిగా తొలగించడం సాధ్యతతో తీసుకునే నిర్ణయమే అవుతుందని శ్రీ చంద్రప్పన్ సభకు తెలిపారు.
సాధ్యమైనంత త్వరలో దేశవ్యాపితంగా ప్రాథమిక విద్యాలక్ష్యాన్ని సాధించేందుకు అన్ని విధాల కృషి చేయ్యవలసిందిగా కర్నాటకంలోని ఇతరులు కారణమని మార్క్సిస్టు పార్టీకి చెందిన శ్రీ యం. వి. రాఘవన్ ఆరోపించారు.
ఈ ఆరోపణలను కాంగ్రెసుపార్టీకి చెందిన శ్రీ పి. ఆర్. కురూప్ ఖండించారు.
రాష్ట్రపతి బడ్జెట్‌పై నేడు ప్రారంభమయిన సాధారణ చర్చలో పాల్గొంటూ వారు పై విధంగా పేర్కొన్నారు.
ఇదిలా వుండగా రాజన్ కేసులో శ్రీ కరుణాకరన్‌ను అరెస్టు చేయాలని కోరుతూ పదిహేనులోపు ప్రధాన ద్వారం ముందు పికెటింగ్ చేస్తున్న ప్రతిపక్ష పార్టీలకు చెందిన విద్యార్థి, యువజనులను పోలీసులు తొలగించారు.
చర్చను శ్రీ రాఘవన్ ప్రారంభిస్తూ, శాసనసభలోనూ, హైకోర్టులోనూ అబద్ధాలు చెప్పిన శ్రీ కరుణాకరన్‌ను ఇంకా కాంగ్రెసు శాసనసభాపార్టీ నాయకునిగానే కొనసాగించం నిగ్గుచేజేసి అన్నారు.
శ్రీ కరుణాకరన్‌ను ప్రశ్నించినట్లయితే రాజన్ కేసులో అన్ని విషయాలు బయటపడి పుంతేవని, రాజన్ మృత దేహం కొరకు గాలించు కూడా అనవసరమని ఆయనన్నారు.

జనతాపార్టీ నుండి బహిష్కరణలు

న్యూఢిల్లీ, జులై 7
ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనతాపార్టీ అధికారయుతంగా ప్రకటించిన అభ్యర్థులకు పోటీగా నిలబడిన తెలుగుదేశం పార్టీ 6 సంవత్సరాలపాటు పార్టీ నుండి బహిష్కరింపబడ్డారు.
ఆ పార్టీ వర్కింగ్ కమిటీ ఢిల్లీలో నేడు రెండు గంటల పాటు సమావేశం జరిపిన అనంతరం ఈ నిర్ణయం తీసుకోబడింది. తెలుగుదేశం పార్టీకి ఎజెండ్లుగా నిలబడిన వారిని కూడా పార్టీనుండి బహిష్కరిస్తారు.
జనతాపార్టీ అధ్యక్షుడు లాంచన ప్రాయంగా పేర ఒకటవ తేదీన జరిగిన అనంతరం పశ్చిమ కార్యక్రమం ప్రారంభించబడి అమలు జరుగుతోంది. అందువలన తెలుగుదేశం పార్టీ సభ్యులు కాదు.
ఇక్కడ పార్టీ ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం ప్రకారం హర్యానాలో [illegible] 102 మంది, రాజస్థాన్‌లో 97 మంది మధ్యప్రదేశ్‌లో 91 మంది తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో పోటీ చేశారు.

విశాఖ పోర్టర్ హార్బర్ పని తీరుపై విచారణకు శ్రీ కులకర్ణి విజ్ఞప్తి

బొంబాయి, జులై 7
విశాఖపట్నం పోర్టర్ హార్బరు పనితీరును అన్ని దృక్కోణాల నుండి పరిశీలించేందుకు ఉన్నతాధికార విచారణ సంఘాన్ని వెంటనే నియమించాలని అఖిల భారత పోర్టు కార్మికుల ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఎస్. ఆర్. కులకర్ణి విజ్ఞప్తి చేశారు.
పోర్టర్ హార్బర్‌లో లోపభూయిష్టమైన యంత్రాలు నెలకొల్పడంవల్ల, ఇనుప అదనం దింపుడు, లోడింగ్‌కు పట్టిన సమయం లోపించడం, వివిధ ఏజెన్సీల మధ్య సహకారం లోపించడం వల్ల అనేక, వాణిజ్య కార్పొరేషన్ ఇంతవరకు రు. 40 లక్షలకు సమానమైన విదేశీమారక ద్రవ్యాన్ని దెనుకోవడం క్రింద నష్టపోయిందని ఒక ప్రకటనలో ఆయన తెలిపారు.

గుజరాత్ సేవింగ్స్‌కు

కమీషన్ పద్ధతిపై ఆంధ్రప్రదేశ్ అంతటా ఏజెంట్లు కావలెను. మీ పార్టీ/పుల్ టైములో నెలకు రు 500/- నుండి రు. 1000/- వరకు సంపాదించండి. మీ దగ్గరలోని ఏ బ్రాంచినైనా సంప్రదించండి లేదా వ్రాయండి.

గుజరాత్ సేవింగ్స్

1. కోఠి, హైదరాబాదు, ఫోన్: 53706
2. గాంధీనగర్, విజయవాడ, ఫోన్: 72152
బ్రాంచీలు: విశాఖపట్నం, అనకాపల్లి, [illegible] అత్తిలి, నర్సాపూర్, నల్లగొండ, మహబూబ్‌నగర్, [illegible] ఏలూరు, [illegible] నిడదవోలు, రాజమండ్రి, కాకినాడ, కడప, ఒంగోలు, శ్రీకాకుళం, అనంతపూర్, [illegible] కర్నూలు, హనుమకొండ, చీరాల, తెర్లాంపూర్‌లగిందాలు

హెచ్. ఒ. 518, కల్బాదేవి రోడ్, బొంబాయి-400002.
ఫోన్: 310605, 310[illegible]

కాగనుల భద్రత పోత్సవ సభ

గూడూరు, జులై 7
[illegible] జిల్లా రాపూరు తాలూకా [illegible] మైదానంలో జూన్ 26వ తేదీ నుండి 15 వ భద్రతాపోత్సవ సభ [illegible] శ్రీ యం. ఆర్. రెడ్డి అధ్యక్షత [illegible] సభకు స్పీకర్ శ్రీ ఆర్. దశరథరెడ్డి, దక్షిణ ప్రాంత గనుల భద్రతా డైరెక్టరు శ్రీ యస్ ఆర్. శంకరన్, [illegible] గనుల భద్రతా డైరెక్టర్ జనరల్ [illegible], డి. [illegible], దక్షిణ [illegible] మైకా మైనర్స్ అసోసియేషన్ [illegible] శ్రీ ఎ.పి. ఆర్. కె. యాచేంద్ర, [illegible] వాణిజ్య మండలి ప్రతినిధి శ్రీ [illegible] వి. కృష్ణారెడ్డి ప్రభృతులు పాల్గొ[illegible]
[illegible] అధ్యక్షత వహించిన శ్రీ యం. [illegible] రెడ్డి మాట్లాడుతూ గని యజమానులు [illegible] కాలమే చెప్పుతూ గని యజమానులు [illegible] పెట్టుబడులు తగ్గుదల, మైనపపట్టుల [illegible] మూలంగా ఉత్పత్తి దెబ్బతింటుందని [illegible] జాగరత్త వివారణకు ప్రభుత్వం ప్రయత్నాలని కోరారు. మైకా యజమానులు [illegible] వివారణ సహకారంవుంటుందని స్పీకర్ [illegible] అన్నారు.
[illegible] వార్షికోత్సవం జూన్ 19-25 [illegible] జరిగింది. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో 56 మైకా గనులు పాల్గొన్నాయి. [illegible] ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన [illegible] పాల్గొన్న కార్మికులకు మేనేజ్, [illegible] ప్రతినిధులకు సభకు రు. 2 వేల [illegible] బహుమతి లిచ్చారు. శ్రీ సి. వి [illegible] రెడ్డి సందర్భ సమ్మోణతో సభ [illegible] పనిచేసింది. [ఏ. వి.]

హరిజనులను మంచినీరు కూడా తోడుకోనివ్వని అగ్రకులాలు

విజయనగరం సమీప గ్రామంలో సంఘటన

(విశాలాంధ్ర విలేకరి)
విజయనగరం, జులై 7
విజయనగరం సమీపంలో గల గొడియాడ గ్రామంలో హరిజన స్త్రీలు మంచినీటి బావి నుండి నీరు తోడుతుండగా నిన్న అగ్రకులాలకు చెందిన పరిశ్రీ కృష్ణ, తుంగల కాంతి, మిరపకాయ పైడితల్లి, గొర్లి అప్పల నాయుడు, తుంగ విజ్ఞాది, బొబ్బిలి రాము నాయుడు తదితరులు సూటి పదిగుడు వెళ్ళి హరిజనుల కుండలను ప్రక్షాళనకోట్టి, ఇత్తడి బిందెలను తీసుకుపోవడానికి ప్రయత్నించారు.
ఈ సందర్భంగా శ్రీమతి వేముల జంగారమ్మ, జుమ్మూరి దుర్గమ్మ, యూంటి మూరి, గాడి జంగారి, గాడి అప్పన్న, రెగిడి పైడితల్లి తదితరులు వారికి అడ్డుగిరి అభ్యంతరం తెలిపారు. అడ్డుపడ్డ వారిని నిర్దాక్షిణ్యంగా కుండలు కొడుచుకొని కొట్టగా తీవ్రంగా గాయాలు తగిలాయి. ఈ విషయంపై హరిజనులు పోలీసులకు రిపోర్టు చేశారు.
గతంలో విజయనగరం సబ్‌కలెక్టరుగా పనిచేసిన జుమ్మూరి సుబ్బారావు ఆ గ్రామ హరిజనుల పరిస్థితి మెరుగు పరచేందుకు చర్యలు తీసుకుని హరిజనులకు ప్రభుత్వం యిచ్చిన ఇంటి భూములు దున్నుకుంటూ ఆటంకపరచిన గ్రామ అగ్రకులాల వారిని మందలించి హరిజనులకు తోడ్పడ్డారు.
అంతేగాక ఆ గ్రామ హరిజనులు జాటి చెట్లు కొట్టి ఆ గ్రామ పర్వంచేసు విజయనగరంలో గల షాపులకు తక్కువ ధరకు అమ్మి జీవనం స్వంతంగా హరిజనులు వ్యాపారం చేసుకునేందుకు విజయనగరం పి. దత్తయ్య, మార్కెట్‌లో స్థలాన్ని కేటాయించి సహకరించి నిమిత్తం బ్యాంకు నుండి రుణాలు యిప్పించారు.

సాంఘిక బహిష్కరణ

ఈ చర్యలు పల్లె వాడు హరిజనులపై అగ్రహించారు. వారిని సాంఘిక బహిష్కరణ చేసి వారికి ఎవ్వరూ అప్పుఇవ్వకుండా నిత్యావసర వస్తువులు అమ్మకుండా, పొలం పనికి పిలవకుండా అనేక ఆంక్షలు విధించారు.
తమకెన్నో అన్యాయాలు చేసిన ఆ గ్రామ కోటవరెడ్డి నాయుడు, మరికొంత మంది గ్రామ పెద్దలు తమ గ్రామ తలారి శ్రీ తమ్మిరెడ్డి గుడిపల్లులను పిలిపించి నాలుగు కాటాలిడిన డబ్బు నేరుగా నొప్పిటీసూపరి వైజర్‌కు కట్టినందుకు అతని జట్టుపనికుని స్వప్రహకోర్టు వరకు కోరారు. మిగతా హరిజనులు అయనను విజయనగరం మహారాజా ఆస్పత్రికి చేర్చి పోలీసులకు రిపోర్టు చేశారు. కాని ఇంతవరకు పోలీసులు ఎవరిని అరెస్టు చేయలేదు.

రాష్ట్ర భూసంస్కరణల చట్టాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో రిట్‌లు

హైదరాబాద్, జులై 7
ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి గరిష్ఠ పరిమితి చట్టం రాజ్యాంగ చెల్లుబడిని సవాలు చేస్తూ దాఖలు చేసిన కొన్ని రిట్ దరఖాస్తులను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు స్వీకరించింది.
సవాలు చేయబడిన చట్ట నిబంధనల సమీక్షించి ఈ దరఖాస్తుదారుల భూములను స్వాధీనం చేసుకోరాదని, లేదా యితర చర్యలు తీసుకోరాదని అందుకు సంబంధించిన భూసంస్కరణల ట్రిబ్యునళ్ళను, తమ నిర్దేశాలకుకోర్టు శాశ్వతిక ఉత్తర్వులు జారీ చేసింది.
ప్రధాన న్యాయమూర్తి శ్రీ టి.జి. దివాన్, న్యాయమూర్తి శ్రీమతి కె. అపరేశ్వరితో కూడిన డివిజన్ బెంచి రిట్‌లను స్వీకరిస్తూ ప్రతివాదులకు నోటీసులు జారీకి ఉత్తర్వు చేసింది.
రాష్ట్ర వ్యవసాయ భూములు గరిష్ఠ పరిమితుల చట్టం వర్తింప జేయబడిన కొన్ని తరహా భూమికి, పార్లమెంటు ఆ మోదించిన పట్టణ ఆస్తుల పరిమితి చట్టం కూడా వర్తింపజేయబడినందున వ్యవసాయ గరిష్ఠ పరిమితి చట్టం చెల్లుబడికాదని దరఖాస్తుదారులు విన్నవించుకున్నారు.
భూ సంస్కరణల అమలుకు రెవిన్యూ అధికారుల ఆధ్వర్యతన ఏర్పాటు చేయబడిన ట్రిబ్యునళ్ళను కూడా వారు సవాలు చేశారు. ఈ అధికారులు ప్రభుత్వ ఎలుకుబడినుండి స్వతంత్రంగా వుండలేరనివారి వాదన.

జూనియర్ డాక్టర్లకు సంఘీభావం

(విశాలాంధ్ర విలేకరి)
హైదరాబాదు, జులై 7
జూనియర్ డాక్టర్ల వ్యాయసమ్మతమైన కోర్కెలకు, సంఘీభావాన్ని వ్యక్తంచేస్తూ రాష్ట్ర విద్యార్థి సమాఖ్య అధ్యక్షి, కార్యదర్శులు శ్రీ యు తులు సి. శ్రీనివాసులు నాయుడు, శ్రీ రాంనర్సింహారావు, నగర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీయుతులు రాహుల్, ఎ. శాస్త్రులు ఒక సంయుక్త ప్రకటన చేశారు.

4 వ రోజుకు చేరుకున్న నెల్లూరు స్పిన్నింగ్ మిల్లు కార్మికుల నిరశన

నెల్లూరు, జులై 7
నెల్లూరు కోఆపరేటివ్ స్పిన్నింగు మిల్లు ఎదుట కార్మికులు జరుపుతున్న రిలే నిరాహార దీక్షలు నేడు 4 వ రోజులో ప్రవేశించాయి.
మొదటిరోజు నిరాహార దీక్షలో శ్రీ కరుపయ్య నాయకత్వాన 5 గురు ఐ.ఎన్.టి.యు. సి కార్మికులు, రెండవ రోజున శ్రీ కృష్ణయ్య నాయకత్వాన 8 మంది ఏ.ఐ.టి.యు.సి కార్మికులు, మూడవరోజున శ్రీపాల్మన్ నాయకత్వాన 11 మంది ఇండిపెండెంటు గ్రూపు కార్మికులు పాల్గొన్నారు.
నేటి నిరాహార దీక్షకు పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎం. రామచంద్రయ్య, పట్టణ ఎ. ఐ. టి. యు. సి నాయకులు శ్రీ బి. వి. తలం నాయకత్వం వహించారు. ఈ నిరాహారదీక్షలో జిల్లా యువజన సమాఖ్య నాయకులు శ్రీ వి. రామరాజు, విద్యార్థి సమాఖ్య నాయకుడు శ్రీ యం. సుధాకర్, హోటల్ వర్కర్స్ యూనియన్ నాయక

ఇళ్ళస్థలాలు, రేషన్‌కార్డుల సమస్యపై పరిష్కారానికి కడప తహశీల్దారు హామీ

కడప జూలై 7

కడపజిల్లా రైతు సంఘపు సమితి నాయకులు శ్రీ యమ్. సి. గంగిరెడ్డి, హనీఫ్, యువజన సంఘపు సమితినాయకులు శ్రీ కె. యుగంధరరెడ్డి, శ్రీ వై ప్రతాపరెడ్డి జూన్ 29 న కడప తాలూకా తహశీల్దారును కలుసుకొని పేదలకు ఇళ్ళస్థలాలు, రేషన్ కార్డులు మొదలగు సమస్యల పరిష్కారానికై విజ్ఞప్తి చేశారు.

కడప పట్టణానికి సమీపమున్న పట్టికొండ, హంపిలనత్తలో దాదాపు 28 కుటుంబాలవారికి ఇళ్ళస్థలాల పట్టాలు చేసినట్లు తి పొందలు మంజూరు చేసినా, స్థల నిర్ణయం జరగలేదు. దీనివల్ల ఆశ్యంతరాలు వస్తున్నాయి. దాదాపుగా తొమ్మిది మాసాలుగా యీ సమస్య పరిష్కారం కాలేదని చెప్పారు.

అలాగే అక్కాయిపల్లెలో దాదాపు 35 కుటుంబాల పేదవాడు ఇళ్లు వేసుకొని కాపురంచేస్తున్న స్థలంలో ప్రతి సంవత్సరం ఎవరో ఒకడు ఆ స్థలం తమదంటూ దౌర్జన్యంగా ఇల్లుపీకివేయడం, తిరిగి వారు కట్టుకోవటం జరుగుతూందని, దాదాపు నాలుగేళ్ళుగా యీ సమస్యపరిష్కారం కాలేదని విన్నవించారు.

ఈ రెండు ప్రాంతాలలో స్వంత ఇల్లు లేక బాధపడుతున్న 73 కుటుంబాలవారికి సాంఘిక సంక్షేమ శాఖవారు ఆక్రమించుకొన్న స్థలాలలో ఇళ్ళస్థలాలు కేటాయించాల్సిందిగా వారు సూచించారు.

దానిపై వెంటనే జిల్లాకలెక్టర్ పిలిపించి, స్థలాలు నిర్ణయించి 'పి' ఫారాలు మంజూరు చేయగలనని తహశీల్దారు హామీ యిచ్చారు.

అలాగే రామరాజుపల్లె సమీపాన 30 యాదాది కుటుంబాల పూరిగుడిసెలు వేసుకున్న స్థలాన్ని సాంఘిక సంక్షేమశాఖవారు ఆ కుటుంబాలకు యివ్వాలని, అల్లాపల్లెష్ వారు తాగుకు నీటి సౌకర్యం కలిగించాలని కోరారు. ఆ రెండు సమస్యలు త్వరితగతిన మూడు రోజుల్లోగా తమ కార్యక్రమం పూర్తిచేసి యివ్వగలరని తహశీల్దారు హామీ యిచ్చారు.

పై అన్ని ప్రాంతాలలో నివసించే పేదలకు వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

టీచర్ల నిధులతో 47 స్కాలర్‌షిప్‌లు

హైదరాబాద్, జూలై 6

ఉపాధ్యాయుల నిధులతో 47 మెరిట్ స్కాలర్‌షిప్ అందజేయడం కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ రాష్ట్రీయ సమన్వయ నిధికి లభించింది. గ్రామీణ ప్రాంతాలు, పట్టణాలు, సికింద్రాబాద్ విద్యా సంస్థలు, రక్షణ సంస్థలకు చెందిన పాఠశాలలు పనిచేసే ఉపాధ్యాయుల పిల్లలకు ఈ స్కాలర్‌షిప్‌లు ఇవ్వబడతాయి.

స్థానికంగా జూనియర్ కాలేజీలోను పనిచేసే టీచర్ల హోదా సెకండరీ లేక సీనియర్ సెకండరీ స్కూళ్ళలో పనిచేసే టీచర్లలో సమానంగా వుండే వారి పిల్లలకు మాత్రమే పథకం వర్తిస్తుంది.

1977 మార్చిలో ఎస్ సర్టిఫికేట్ జరిగిన ఈ కింది పేర్కొన్న పరీక్షలలో ప్రతి పరీక్షకు స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయబడతాయి.

ఎస్. ఎస్. సి, మెట్రిక్యులేషన్ లేక దాని సమానమైన పరీక్ష, రెండు సంవత్సరాల ఇంటర్ మీడియట్ పరీక్ష, 1976 డిసెంబర్, 1977 జనవరిలో జరిగిన ఇండియన్ స్కూల్ సర్టిఫికేట్ పరీక్షల్లో 60 శాతం లేక అంతకు మించిన మార్కులు పొందిన విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవచ్చును.

అయితే ఆ విద్యార్థుల తల్లిదండ్రులు (లేదా పాలకులు) నెలసరి ఆదాయం రు 500 రు మించి వుండరాదు.

సభలూ-సమావేశాలు

మచిలీపట్నం టౌన్‌హాలులో జూలై 8 నేడు సాయంత్రం 7 గంటలకు స్వందన సాహితీ సమ్యా అధ్వర్యాన 'సాహిత్య సభ' జరుగుతుంది.

గ్రామీణపరిశ్రమలకు వినియోగపడే భారీపరిశ్రమలకు ప్రాధాన్యత

ప్రదాపిలా సంఘ డిప్యూటీ ఛైర్మన్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 7

గ్రామీణ పరిశ్రమల ప్రోత్సాహం, సూక్ష్మస్వతంత్రీకరణతో సంబంధంలేని కీలక, భారీపరిశ్రమలను మాత్రమే అధిక ప్రదాపిలా సంఘ డిప్యూటీ చైర్మన్ శ్రీ డి. టి. శ్రీంద్రవాలా పిన్న రాత్రి చెప్పారు.

ఆలిండియా రేడియో స్వాతంత్ర్యదినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని జరిగిన అంతర్వ్యూలో భారీపరిశ్రమలను ప్రోత్సహించడం అనేది ఒకటి ఎక్కువగా అర్థం కాదని. ఎవరైనా రాయం, గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి అని చాలా అవసరమని అర్థాలాలు చెప్పారు.

ప్రస్తుత పరిస్థితిని స్థూలంగా చెప్పాలంటే, కీలక, భారీ పరిశ్రమలపై పెట్టుబడులు తక్కువగా వుంటాయని. అయితే స్పష్టంగా చెప్పాలంటే అవసరమైన పెట్టుబడులు ఎక్కువగానే వుంటాయని తాను భావిస్తున్నట్లు చెప్పారు.

ఇంతవరకు దాని పరిశ్రమలకు ప్రాధాన్యత పెట్టుబడులు అనవసరమైనవని, వనరులలో అత్యధిక భాగం వాటికి కావలసి వస్తుంది, ఇవ్వకుండ విధేయమారకం నిధులుగానివుంగా వున్నందున, గతంలో అనుసరించిన దారి తప్పింది. దీనివలన ప్రత్యామ్నాయ విధానాల విషయంలో ఎక్కువ జాగ్రత్త అవసరం. విదేశీమారకం నిధులు అనుకూలంగా వున్న దృష్ట్యా దిగుమతి ప్రత్యామ్నాయాలు విడిగా కాలా, కాలా, లేక, దేశంలోనే ఉత్పత్తి చెయ్యాలా అనే అంశంపై హ్యూహాన్ని ఎక్కువగా చేసుకోవడంలో యిప్పుడు మనకు స్వేచ్ఛ అవసరమని అన్నారు.

అడ్డంకి కార్పొరేషన్ అనోడియేషన్ ఎన్నికలు

అడ్డంకి, జూలై 7

ప్రకాశం జిల్లా అడ్డంకి బ్లాక్ సహకార్యక్రమ అనోడియేషన్ అధ్యక్షులుగా శ్రీ కొత్త రాధాకృష్ణమూర్తిని ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎన్నుకున్నారు.

కార్యదర్శిగా శ్రీ గ్రంధి హనుమంతరావు, కోశాధికారిగా శ్రీ ఆకుల సత్యనారాయణలతోపాటు మరో నలుగురు కార్యవర్గానికి ఎన్నికయారు.

తిరువూరులో విద్యార్థుల ప్రదర్శన

తిరువూరు జూలై 7

స్థానిక జూనియర్ కళాశాల హైస్కూలు విభాగం విద్యార్థి నాయకులు ఆధ్వర్యాన గత నెల 29 న తిరువూరులో విద్యార్థులు ప్రదర్శనగా వెళ్ళి తహశీల్దారుకు మెమొరాండం అందజేశారు.

పట్టణంలో పాఠ్య పుస్తకాల బ్లాక్ మార్కెటును అరికట్టాలని, గైడ్లను బహిష్కరించి పేద విద్యార్థుల విధిమంపజేయాలని, పాఠ్య పుస్తకాలు త్వరితంగా అందచేయాలని కోరారు. ప్రదర్శనకు హైస్కూలు విభాగం అధ్యక్షుడు, కార్యదర్శులు శ్రీయుతులు కె. నరసింహారావు, జి. శ్రీనివాసులు నాయకత్వం వహించారు.

కమ్యూనిస్టుపార్టీ సభ్యురాలు అక్కమ్మ అకాల మరణం

తాలూకా సమితిసంతాపం

అనంతపురం, జూలై 7

అనంతపురం తాలూకా పూలకుంట గ్రామానికి చెందిన కమ్యూనిస్టుపార్టీ సభ్యురాలు ప్రజా పోరాటాలలో విశేషంగా కృషి చేసిన శ్రీమతి టి. అక్కమ్మ అకాలంగా మరణించారు. ఆమె మృతి పట్ల తాలూకా కమ్యూనిస్టు సమితి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది.

జి రామమోహనరావుకు జైలుశిక్ష, జరిమానా

విజయవాడ, జూలై 7

నిర్లక్ష్యంగాను, ఇష్టానుసారంగా మోటారు సైకిల్ నడిపి శ్రీ చంద్రపాటి ఎదుకొండలు మృతికి కారకుడైన శ్రీ గట్టు రామమోహనరావుకు రు 250 జరిమానా, 10 రోజుల జైలుశిక్ష విధించారు. విజయవాడ న్యాయ అదనపు మజిస్ట్రేటు యీ శిక్ష విధించారు. జరిమానా చెల్లించనట్లయితే మరికొంత కాలం నెలలు జైలుశిక్ష అనుభవించవలసి వుంటుంది. మృతుని కుటుంబానికి రు. 2 200 సహాయంగా ఇవ్వవలసిందిగా కూడా మెజిస్ట్రేట్ తీర్పు చెప్పారు.

ట్రాఫిక్ యస్. ఐ. [illegible] శ్రీ ఎ. ప్రభాకరరావు కేసు దర్యాప్తు చేశారు.

కూచిపూడిలో కె. సి. సి. బ్యాంకు బ్రాంచి

కూచిపూడి, జూలై 7

కృష్ణాజిల్లా దివిసీమలో కూచిపూడి గ్రామంలో జూన్ 15 న జరిగిన బందరు కృష్ణాకోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు బ్రాంచికి ఆంధ్రప్రదేశ్ సహకార శాఖామాత్యులు శ్రీ బత్తిన సుబ్బారావు ప్రారంభోత్సవం చేశారు.

సభకు విద్యాశాఖ మంత్రి మందరి వెంకట కృష్ణారావు అధ్యక్షత వహించారు.

లోకాయుక్త బందరు కె. సి. సి. బ్యాంకు చైర్మన్ శ్రీ పంటా కృష్ణమూర్తి స్వాగతం చెప్పారు.

సహకార రంగంలో జిల్లా సాధించిన అభివృద్ధిని జిల్లా కోఆపరేటివ్ అధికారి శ్రీ పి. వి. రాయుడు వివరించారు.

బ్యాంకు బంగారు బుకాల వదకాన్ని నిడుమోలు కానక సత్యులు శ్రీ కమమూరి సోమేశ్వరరావు ప్రారంభించారు.

సభలో కానక సత్యులు శ్రీయుతులు బి. కరణి సత్యనారాయణరావు, కమ్మిలి అప్పారావు పెంట్రల్ బ్యాంకు డైరెక్టరు శ్రీ మడకలి రామారావు జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఇ. వి. రామారావు మాట్లాడారు. వెంట్రిక్ [illegible] యస్. యస్. అధ్యక్షత వహించి ఉపసంహరణ చేశారు.

ప్రపంచ బ్యాంకు వే 76-77లో భారతకు 79 కోట్ల డాలర్ల రుణం

న్యూఢిల్లీ, జూలై 7

1977 మార్చిలో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారతకు ప్రపంచ బ్యాంకు దాని అనుబంధ సంస్థల ద్వారా మొత్తం 79 కోటి డాలర్ల సహాయం అందించింది యిందులో 4801 కోట్ల డాలర్ల రుణం బ్యాంకు అనుబంధసంస్థ అయిన అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ మంజూరు చేసింది.

1976 77 లో భారతకు అందించిన ప్రపంచ బ్యాంకు సహాయంతో బాంబేహైదరాబాదులో డ్రైనేజికు 15 కోట్ల డాలర్ల రుణం మంజూరు కావడం ముఖ్యమైన పరిణామం. భారతలో పెట్రోలియం రంగానికి ప్రపంచ బ్యాంకు రుణాలను విస్తరించడం యిదే ప్రథమం,

ప్రపంచ బ్యాంకు అనుబంధ సంస్థ ఐ. డి. ఎ. భారతలో ఎడ్యుకేషన్ అభివృద్ధికి దీర్ఘకాలంగా సహాయం చేస్తోంది ఈ రంగంలో ఐ. డి. ఎ. సింగరేణి కాలరీస్ వర్కర్ల విద్యుత్ కేంద్రం మొదటి దశ విస్తరణకి యిచ్చిన 15 కోట్ల డాలర్ల రుణం ఇటీవలనే స్వీకరించింది.

1977 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు గ్రూప్ సహాయం చేస్తున్న యితర ప్రాజెక్టులు ఎక్కువగా వ్యవసాయ రంగంలో వున్నాయి.

ఇందులో వ్యవసాయ రీ సైక్లింగ్, అభివృద్ధి కార్పొరేషన్ 20 కోట్ల డాలర్ల ఐ డి ఎ రుణం మొదలయినవి వున్నాయి.

ఈ సంవత్సరం ప్రపంచ బ్యాంకు భారతలో విద్యా తరహా రంగానికి 4 కోట్ల డాలరు పబ్లికమ్యూనికేషన్లకు 8 డాలర్లు, బ్రాడ్‌కాస్టింగ్ [illegible] 2 కోట్ల డాలర్లు, సముద్రంలో నూనె గనుల అభివృద్ధికి 15 కోట్ల డాలర్లు ఇదా అని అంచనా వేస్తున్నారు.

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ వ్యవసాయ రీసైక్లింగ్ అభివృద్ధి కార్పొరేషన్ 20 కోట్ల డాలర్లు, సింగరేణి కాలరీస్ థర్మల్ విద్యుత్ కేంద్రానికి 15 కోట్ల డాలర్లు, మద్రాసు పట్టణాభివృద్ధికి 2 4 కోట్ల డాలర్లు, తమిళనాడులో నీటి పారుదలకు 2.3 కోట్ల డాలర్లు మధ్యప్రదేశ్‌లో వ్యవసాయ వరోదనకు 1.2 కోట్ల డాలర్లు ఆస్సాంలో వ్యవసాయ విస్తరణ, సర్వీస్ కుంబాలు 80 లక్షల డాలర్ల ఋణాన్ని అందజేస్తుంది.

రేడియో

శనివారం - జూలై 9
శక 1899 .. ఆషాఢ 18

హైదరాబాద్-ఎ

ప్రసారము I

6.00 వందేమాతరం; 6.55 సుప్రభాతం; 7.15 సమాచార లేఖ; 7.15 లలిత సంగీతం; 7.30 చిత్రసీమ; 8.30 మందాల జగన్నాథరావు - వీణ; 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 చిత్రసీమ; 12.00 సంగీత సుధ; 1.00 చిత్రసీమ; 2.30 మందాల జగన్నాథరావు - వీణ; 2.30 బాలానందం; 3.00 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.15 మందాల జగన్నాథరావు - వీణ; 5.00 పాప్కార్న్ పేదర; 8.15 పదాలు - ఎస్. బాలసుబ్రహ్మణ్యం; 8.45 లలిత సంగీత రూపకం మండి పాటలు; 9.30 దాశీయ సంగీత కార్యక్రమం - సిద్ధేశ్వరి దేవి - గానం; 11-10 ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I

5.55 వందేమాతరం; 6.55 జిల్లా సమాచార లేఖ; 7.15 జానపద గేయాలు; 7.40 విజ్ఞానదాయ; 7.45 రంగస్థలి; 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 చిత్రతరంగిణి; 1.10 లలిత సంగీతం - డి. అమరాధ; 1.30 కల్పిత 3.00 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.15 లలిత సంగీతం - డి. అమరాధ; 5.30 చిత్రతరంగిణి; 6.30 చిత్రతరంగిణి; 8.00 యువవాణి; 9.15 వార్తలు; 9.30 జానపద సంగీత కార్యక్రమం - సిద్ధేశ్వరి దేవి. గానం; 11 10 ప్రసార సమాప్తి.

లారీ, సైకిల్ ఢీ: ఒక స్త్రీ మృతి

రాజమండ్రి, జూలై 6

నిన్న గోదావరి గట్టుమీద ఆడుడు మహిళ లను ఎక్కించుకుని వస్తున్న ఒక సైకిలిని లారీ ఢీకొన్న పలితంగా ఒక స్త్రీ అక్కడి కక్కడే మరణించింది. సైకిల్ తొక్కుతున్న వ్యక్తి, ఆతని భార్యకు గాయాలు తగిలాయి. పరిణామంగా ప్రజలు ఆసుపత్రికి చేర్చారు.

ఋతుక్రమం అలస్యమైతే?
ఎలాంటివేదన ప్రాతఘాంచిన దేవిపిల్లు వాడండి
'దేవి పిల్లు ముఖ్యంగా అలస్యమైన క్రమముగాకాక పోయిన బాధతో కూడిన లేక ఆగిపోయిన బహిష్టు దేవిపిల్లు బాగుగ గుణమిచ్చును
FULL COURSE 28 TABLETS HALF COURSE 14 TABLETS
SEENU & Co., MADRAS-21
స్టాకిస్టులు: నిటి ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్, విజయవాడ-1.

రు. 5,000 లు విలువైన బహుమతులు గెలవండి - ఎంట్రీ ఫీలేదు.
సహాయం కొరకు 62 గల నమూనా

8	23	20	11
18	13	14	17
15	16	19	12
21	10	9	22

మొదటి బహుమతి: బాలీలు, కెమేరాలు, పెట్రోమాక్స్ రికార్డు ప్లేయర్లు, జపాన్ మోటార్ ట్రాన్సిస్టర్లతో సహా ఒకటి కన్సోలేషన్ బహుమతి: అమెరికన్ డిజైన్స్ వీరెలు లేక జపాన్ మోటార్ ట్రాన్సిస్టర్స్ తగ్గింపు రూపం. ఏ ఎంట్రీకి సంబంధం లేదు. మొదటి బహుమతి మిగిలినవారికి కన్సోలేషన్ బహుమతి. ముగింపు తేది 21.7.77 ప్రమోటర్ల నిర్ణయమే చివరది, తప్పనిసరైనది. సాధారణంగా 16 ఫారిగడులు తయారుచేసి 4 లైనుగు నుండి 19 వరకు మొత్తం పరుచు అంకెలు ఒక అంకె ఒకసారి మాత్రమే ఉపయోగించి ఎనిమిదిగా మొత్తం 46 గడులనిండును. పత్రికల తదుపరి గెలిచినవారికి పోస్టేజి, ప్యాకింగ్ కి చెల్లించుటకు తెలియజేయబడుతుంది. బహుమతులు ఇన్‌టిమేషన్ లేదుగా తెలియజేయబడినవి వంగానంపబడినాయి ఒకటుండగా ఒక ఎంట్రీ మాత్రమే అంగీకరించబడును మొదట చేరిన ఎంట్రీకి 101/- నగదు.
USHATEXTILES (V.A.)
P. B. NO. 9406, DELHI.51.

ANDHRA CHRISTIAN COLLEGE : GUNTUR
(Day and Evening)
Admissions for I B. L. Classes will commence on 2 [illegible] 1977. The last date for the receipt of [illegible] applications in the College office for I B. L. 1977.
Application forms and Prospectus can be had from the College office on payment of Re. 1/- or [illegible] 75 p. by money order.
I, II and III B. L. Classes will commence at 9.45 a.m. for Day and 6.00 p. m. for Evening College respectively from 2-8-1977.
Dr. G. SAMUEL,
Principal.

మార్కెట్ ధరలు

విజయవాడ, జూలై 7

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టర్ వేసు అందచేసిన 6—7—77 నాటి రోజు ధరలు (కిందటాలేసు పంచి బస్తాలు, వస్తువుల మినహా)

ధాన్యం

	మహారాష్ట్ర	అమ్మకాలు
విజయవాడ	110.00	88 00

బియ్యం

విజయవాడ	190.00	160 00
సంక్రాల	450.00	950.00

ఆపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	260.00	285 00
రాజమండ్రి	240 00	285.00
గుంటూరు	270 00	290 00

	పెసలు	శనగలు
విజయవాడ	220 00	180.00
రాజమండ్రి	235 00	—
గుంటూరు	2 0.00	180 00

వేరుశెనగ

	పప్పు	నూనె
విజయవాడ	—	100 00

బెల్లం

	1వ రకం	2వ రకం
అనకాపల్లి	169.00	151.00
తాడేపల్లిగూడెం	198 00	183 00

దినుసులు

విజయవాడ	650 00

పసుపు

	కొమ్ములు	గుండలు
మద్రాసు	650 00	574 00
కడప	508 00	496.00

మిర్చి

	1వ రకం	2వ రకం
గుంటూరు	750 00	650 00

చింతపండు

	1వ రకం	2వ రకం
విజయవాడ	420.00	320.00

బంగారం-వెండి

	10 గ్రాములకు
బంగారం స్టాండర్డ్	600 00
వెండి ప్యూరిటీ (కిలో)	1180.00

జయశ్రీ గ్రూప్‌లో చేరండి!
ఉచితంగా!
మొదటినెలలో . 6వ పేజీ బేగ
రెండవనెలలో . జిప్ ఎయిర్ ఇండియా బేగ
11.వ నెలలో . ఆల్ పర్పస్ మెంబు వైల్
19.వ నెలలో . ట్రావెల్ కేసు 21.వ నెలలో . పోకెట్ ట్రాన్సిస్టర్
మరియు 60 మాసములు గ్రూప్ బహుమతులు. 18185 బహుమతుల విలువ రు 3,01,200
ఆకర్షణీయ ఉచిత బహుమతులు నెలవారీ బహుమతులు, ప్రత్యేక బహుమతులు, ఆకస్మిక ప్రత్యేక బహుమతులు పొందండి!
ఇంకా అంతకు ప్రవేశించుట కలదు
ఆంధ్రప్రదేశ్ ముఖ్య కేంద్రములలో బ్రాంచీలు. డెవలప్‌మెంటు ఆఫీసులు కలవు.
వివరములకు
ఆంధ్రప్రదేశ్ సేవింగ్ & ఫైనాన్సు
(సర్వే మెంటు రిజిస్ట్రేషన్ నెం 2870) పి.బి. నెం. 47-రాజమండ్రి-533101
ఫోన్ - 1417 గ్రామ్సు: సేవింగ్
బ్రాంచీలు డెవలప్‌మెంటు ఆఫీసులు ఆంధ్రప్రదేశ్ అంతటా కలవు.
ANDHRA PRADESH SAVINGS & FINANCE RAJAHMUNDRY
ఆంధ్రప్రదేశ్ సేవింగ్ & ఫైనాన్సులో మీ సొమ్ము ఆదాచేసి ఉచిత బహుమతులు, బహుమతులు పొందండి
PRAVIN INDIA

ప్రఖ్యాత నటులు... సమర్థ దర్శకులు శివాజీగణేశన్
విఖ్యాత దర్శకులు... A.C. త్రిలోకచందర్
అపూర్వ సమ్మేళనం!
చక్రవర్తి అయ్యంగారు సమర్పించు
దేవ ప్రాసాదక్షను వారి
దేవుడిచ్చిన భార్య
తమిళములో: విఖ్యాత నిర్మాత-దర్శకుడు ధనంజయ
ఆంధ్రానువాదం: పెంటేశ్వర ఫిలిమ్స్ (సంటూరు)
తెలుగులో: ఎన్. త్రిలోకచందర్
సత్రీభిలింగ్

9-7-77 నుండి ఉదయం ఆటతో
విజయవాడ .... జైహింద్
గుడివాడ .... వెంకటేశ్వరథియేటర్

4 వారం


శ్రీ వాణీ ఆర్ట్ కంబైన్స్
ఒకే రక్తం
కథ నిర్మాత శ్రీ కొమ్మనేని సుబ్బరాజు
యస్.వి. సుబ్బరాజు - పి.చంద్రశేఖర రెడ్డి
అపూర్వ చిత్రము
AA ANNAPURNA

నేడే విడుదల
విజయవాడ నైజాగ్ గుంటూరు నెల్లూరు
నటరంగ్ (A) శ్రీ శేషమహల్ (A) సంగీత్ (A) రంగమహల్ మాధవ్
యాక్షన్ చిత్రాలకు కెల్ల మేటి యాక్షన్ చిత్రం!
ప్రకాష్ మెహ్రా.....
అమితాబ్ వినోద్ ఖన్నా రేఖా రంజిత్ అరుణా ఇరాని అస్రాని

ఛాయా: ఇషాన్ ఆర్య (మంత్రాలకుచ్చు)
కథ-చిత్రకథనం: రాకేష్ కుమార్
సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ
త్రీ వెంకటరమణా పిక్చర్స్ లిమిటెడ్ సమర్పణ
తమిళమాక కలరు
GOLDEN

గమనిక: వైజాగ్‌లో సంగీత్ (ఎ.సి.) మరియు శ్రీ రామా పిక్చర్ ప్యాలెస్‌లలో నేడే ఉదయంఆటతో విడుదల!

విశాలాంధ్ర విజ్ఞాన సమితి పరిషత్ ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ : సి. రాఘవాచారి, ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ - 520004 R No. 3118/57.